# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ
8099779988
ఆంధ్రప్రదేశ్
9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
• జిల్లా బ్యూరో చీఫ్‌లు
• జిల్లా స్టాఫ్ రిపోర్టలు
• నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
• మండల రిపోర్టర్లు కావలెను

సంపుటి : 2 సంచిక : 277 మంగళవారం 7 మే 2024 పేజీలు : 8 వెల : 5/-
Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri

## లోక్‌సభ ఎన్నికల్లో
# బీఆర్ఎస్ పోటీలోనే లేదు



- కేసీఆర్‌తో పంపకాల్లో తేడా రావడంతోనే
- బీఆర్ఎస్ నుంచి ఈటల బయటకు వచ్చారు
- మంత్రిగా పని చేసిన ఈటల బీసీలకు ఏమైనా చేశారా? అని ప్రశ్న
- ఉప్పల్ ఫ్లై ఓవర్ పనుల గురించి ఎప్పుడైనా కేంద్రాన్ని నిలదీశారా?
- లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదని వ్యాఖ్య
- కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్‌పై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు


అంబర్‌పేటలో రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం

- అంబర్‌పేటలో కబ్జాలను వీహెచ్ అడ్డుకున్నారని కితాబు
- బతుకమ్మకుంటలోనే బతుకమ్మ పండుగను నిర్వహిస్తామని స్పష్టీకరణ

**మల్కాజ్‌గిరి**

మల్కాజ్‌గిరి లోక్ సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా ఉప్పల్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ... గతంలో మంత్రిగా పని చేసిన ఈటల బీసీలకు ఏమైనా చేశారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌తో పంపకాల్లో తేడా రావడంతో ఆయన బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చారని... అంతేతప్ప ప్రజల కోసం కాదని వ్యాఖ్యానించారు. ఉప్పల్?లో నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనుల గురించి కేంద్రాన్ని ఎప్పుడైనా ప్రశ్నించారా? అని నిలదీశారు. కరోనా సమయంలో సీఎస్ఆర్ నిధులు దోచుకుంటుంటే ఒక్క మాట కూడా -మిగతా3లో



# గత సర్కారే కారణం!

- 2019లోనే ప్రమాద సంకేతాలిచ్చిన మేడిగడ్డ
- మరమ్మతుల కోసం బ్యారేజీని ఖాళీ చేయడానికి అనుమతి ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం
- దీంతోనే బ్యారేజీ పరిస్థితి నానాటికి క్షీణించింది
- సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతోనే మేడిగడ్డ పియర్లు, ర్యాఫ్ట్ కుంగాయి
- తాత్కాలిక నిల్వ కోసమే కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణం
- చంద్రశేఖర్ అయ్యర్ కమిటీకి తెలియజేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ

**హైదరాబాద్:**

మేడిగడ్డ బ్యారేజీ 2019 వరదల సమయంలోనే ప్రమాద సంకేతాలిచ్చింది. బ్యారేజీ దిగువన దెబ్బతిన్న భాగానికి మరమ్మతులు నిర్వహించాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పలుమార్లు నిర్మాణ సంస్థను కోరారు. స్పందించిన నిర్మాణ సంస్థ మరమ్మతులు నిర్వహణ కోసం బ్యారేజీని ఖాళీ చేయాలని కోరింది. ఖాళీ చేయడానికి (గత)రాష్ట్ర ప్రభుత్వం అనుమతించకపోవడంతోనే బ్యారేజీ పరిస్థితి నానాటికి క్షీణిస్తూ వచ్చింది.' అని రాష్ట్ర నీటిపారుదల శాఖ స్పష్టం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు 2019 వర్షాకాలంలో ప్రమాద సంకేతాలిచ్చినా, నిర్లక్ష్యం చేయడంతోనే వాటి పరిస్థితి రోజురోజుకు క్షీణించడంతో పాటు బ్యారేజీల్లోని స్ట్రక్చర్లకు నష్టం పెరిగిందా? అని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని -మిగతా3లో



# దద్దమ్మలు, సన్నాసులు అంటే ఊరుకునేది లేదు

కేసీఆర్, ముందు నీ భాష మార్చుకో.. ఆ సొమ్మును కక్కించి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

తెలంగాణలో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం

నామా నాగేశ్వర రావును ఏ పార్టీ నుంచి కేంద్రమంత్రిని చేస్తారని ఎద్దేవా

**హైదరాబాద్:**

'కేసీఆర్ ముందు నీ భాష మార్చుకో... సిగ్గులేకుండా మాజీ సీఎం హోదాలో ఏమిటా మాటలు? దద్దమ్మలు, సన్నాసులు అంటే చూస్తూ ఊరుకోం. నువ్వు దోపిడీ చేసిన సొమ్మును కక్కించి వాటితోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం' అని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఎన్నికల కోడ్ పూర్తి కాగానే ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనలు చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... తెలంగాణలో ఒక్క సీటు కూడా గెలవలేని బీఆర్ఎస్ పార్టీ నుంచి నామా నాగేశ్వరరావు కేంద్రమంత్రి ఎలా అవుతారు? ఏ పార్టీ నుంచి అవుతారు? అని ప్రశ్నించారు. దేశ సంపదను ప్రధాని -మిగతా3లో

## బీజేపీ పాలనలో అచ్చేదిన్ కాదు..
# చచ్చేదిన్ వచ్చింది



- నిజామాబాద్‌లో పోయినసారి బీజేపీ ఎంపీని గెలిపించారు. ఏమన్న లాభం జరిగిందా..?
- సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అయిందా..?
- కాలేదు కానీ దేశ్ కా సత్య నాశ్ అయింది
- మేకిన్ ఇండియాలో, డిజిటల్ ఇండియాలో ఏమైనా వవచ్చిందా..?
- కేసీఆర్ చనిపోయే వరకు నా గుండెలోల్లో నిజామాబాద్ ఉంటది
- వరద కాల్వను నాశనం చేశారు ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కాదా..?
- 14 ఎంపీ స్థానాలు గెలిస్తే కేంద్ర రాజకీయాల్లో తెలంగాణ కీలకం

**నిజామాబాద్**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ పాలనలో అచ్చేదిన్ కాదు.. చచ్చేదిన్ వచ్చిందని కేసీఆర్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిజామాబాద్‌లో పోయినసారి బీజేపీ ఎంపీని గెలిపించారు. ఏమన్న లాభం జరిగిందా..? ఏకాణా పని కూడా కాలేదు కదా..? నేను సీఎం అయినప్పుడు మోదీ ప్రధాని అయ్యారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యే ముందు ప్రధాని అయిన తర్వాత ఒక వంద యాభై నినాదాలు -మిగతా3లో

# దోచుకున్న డబ్బుల్ని మోదీ రికవరీ చేస్తున్నారు



- దోచుకున్న ఈ డబ్బుని మోదీ అక్కడ రికవరీ చేస్తున్నారు
- నేను ఈ దోపిడీని ఆపేందుకు ప్రయత్నిస్తుంటే, కొందరు నన్ను దూషిస్తున్నారు
- మీరే చెప్పండి.. మీ డబ్బుని మోదీ ఇలాగే కాపాడాలా? వద్దా?"
- లెక్కల్లో చూపని రూ.25 కోట్ల నోట్ల కట్టలు బయటపడిన ఉదంతంపై ప్రధాని నరేంద్ర మోదీ

# లోక్ సభ ఎన్నికల్లో హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ షురూ



- ప్రశాంతంగా రాష్ట్ర వ్యాప్తంగా హెూం ఓటింగ్ కొనసాగుతున్నప్పటికీ.. కొంత మందకోడిగా పోస్టల్ బ్యాలెట్ మాత్రం
- పోలింగ్ నిర్వహణ కోసం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
- ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశాం
- ఎన్నికల నిర్వహణలో మూడు లక్షల మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారు

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హెూమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా హెూం ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నప్పటికీ.. పోస్టల్ బ్యాలెట్ మాత్రం కొంత మందకోడిగా సాగుతుంది. ఇక పోలింగ్ నిర్వహణ కోసం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్తోంది ఎలక్షన్ కమిషన్. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామంటోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామంటుంది. ఎన్నికల నిర్వహణలో మూడు లక్షల మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొంది. ఎన్నికల విధుల్లో ఉన్నవారు దాదాపు 2,40,000 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం అప్లై చేసుకున్నారు. -మిగతా3లో




## రిజర్వేషన్లను రక్షించేది
# బీజేపీ మాత్రమే

- సనాతన ధర్మాన్ని కాంగ్రెస్ పార్టీ అవహేళన చేస్తోందని ఆగ్రహం
- ఒకే దేశం - ఒకే రాజ్యాంగం మోదీ ప్రభుత్వం విధానమని వెల్లడి
- మోదీ హయాంలో బ్రిటన్‌ను వెనక్కి నెట్టి భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందన్న నడ్డా

# నేడే మూడో దశ పోలింగ్

**న్యూఢిల్లీ :** దేశంలో ప్రస్తుతం ఏడు దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటి వరకు రెండు దశల్లో ఓటింగ్ పూర్తైంది. ఆ తర్వాత మే 7న మూడో దశ పోలింగ్ జరగనుంది. మూడో దశ ఓటింగ్ కారణంగా ఈరోజు అంటే మే 5 ఆదివారం రోజున ఎన్నికల ప్రచారం నిలిచిపోయింది మే 7న 12 రాష్ట్రాల్లోని 94 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఇందులో కోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.మూడో దశ పోలింగ్ జరుగుతున్న నియోజకవర్గాల పరిధిలో అమిత్ షా, శివరాజ్ చౌహాన్, దిగ్విజయ్ సింగ్, డింపుల్ యాదవ్, సుప్రియా సూలే సహా పలువురు ప్రముఖుల భవితవ్యం తేలనుంది. ఇప్పటి వరకు దేశంలోని 21 రాష్ట్రాల్లోని 102 స్థానాలకు తొలి దశలో ఓటింగ్ జరగ్గా, ఏప్రిల్ 26న రెండో దశలో 88 స్థానాలకు పోలింగ్ జరిగాయి. ఆ తర్వాత మూడో విడత పోలింగ్‌కు ఈసీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మే 7న 94 స్థానాల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ తర్వాత మే 13న నాల్గవ దశ, మే 20న ఐదో దశ, మే 25న ఆరో దశ, జూన్ 1న ఏడో దశ పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు హోరాహోరీగా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై మూడో విడత పోలింగ్‌కు సిద్ధమవుతున్నారు. మూడో దశలో కర్ణాటక, మధ్యప్రదేశ్, అస్సాం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, దాద్రా అండ్ నగర్ హవేలీ, డామన్ అండ్ డయ్యూ, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో పోలింగ్ జరగనుంది. అయితే, జమ్ము కశ్మీర్‌లోని



అనంత్‌నాగ్ రాజౌరి స్థానంలో ఎన్నికల సంఘం ఓటింగ్ తేదీని మార్చింది. ఇప్పుడు ఇక్కడ మే 25న ఆరో దశలో ఓటింగ్ జరగనుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ఓటరు అవగాహన ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది.ఇక మే 7న ఈవీఎంలలో భవితవ్యం నిర్లిప్తమయ్యే వారిలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేరు కూడా ఉంది. గుజరాత్‌లోని గాంధీనగర్ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా అమిత్ షా బరిలో నిలిచారు. మధ్యప్రదేశ్‌లో విదిశా నుంచి మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, గుణ శివపురి నుంచి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, రాజ్‌గఢ్ నుంచి మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ పేర్లు ఉన్నాయి. వీరితో పాటు ఉత్తరప్రదేశ్‌లోని ములాయం కుటుంబానికి చెందిన డింపుల్ యాదవ్, అక్షయ్ యాదవ్, ఆదిత్య యాదవ్‌ల భవితవ్యం కూడా మంగళవారం ఖరారు కానుంది. మహారాష్ట్రలోని బారామతి సీటులో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్‌ల భవితవ్యం కూడా ఈవీఎంలలో ఖరారు కానుంది.

# దోచుకున్న డబ్బుల్ని మోదీ రికవరీ చేస్తున్నారు

జార?ండ్‌లోని ఓ హౌస్ కీపర్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిర్వహించిన సోదాల్లో.. లెక్కల్లో చూపని రూ.25 కోట్ల నోట్ల కట్టలు బయటపడిన ఉదంతంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. తనతో పాటు తన ప్రభుత్వం ప్రజల నుంచి దోచుకున్న డబ్బును రికవరీ చేస్తోందని పేర్కొన్నారు. ఒడిశాలోని నబరంగ్‌పూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

"జార?ండ్‌లో ఈరోజు భారీ స్థాయిలో నోట్ల కట్టలు బయటపడ్డాయి. దోచుకున్న ఈ డబ్బుని మోదీ అక్కడ రికవరీ చేస్తున్నారు. నేను ఈ దోపిడీని ఆపేందుకు ప్రయత్నిస్తుంటే, కొందరు నన్ను దూషిస్తున్నారు. మీరే చెప్పండి.. మీ డబ్బుని మోదీ ఇలాగే కాపాడాలా? వద్దా?" అని మోదీ తన ప్రసంగంలో ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అవినీతిపరుల్ని జైలుకి పంపిస్తోందని పేర్కొన్నారు. మాజీ ప్రధాని రాజీవ్



గాంధీని ప్రస్తావిస్తూ.. అవినీతిని కాంగ్రెస్ సాధారణీకరించిందని ఆయన విమర్శించారు. నలభై ఏళ్ల క్రితం ఒడిశాకు ఓ ప్రధాని వచ్చారని.. ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి పంపితే పేదలకు కేవలం 15 పైసలు చేరేదని.. అంటే 100 పైసల్లో 85 పైసలు కాంగ్రెస్ దోచుకుందని ఆరోపించారు. కానీ తాను కేంద్రం నుంచి ఒక్క రూపాయి పంపితే ఒక్క పైసా కూడా తిననని, ఎవరైనా ఒక్క పైసా తింటే వాళ్లు జైల్లో చిప్పకూడు తినాల్సిందేనని మోదీ చెప్పుకొచ్చారు. ఇదిలావుండగా.. మనీలాండరింగ్ కేసులో భాగంగా ఈడీ సోమవారం జార?ండ్ రాజధాని రాంచీలోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ నేపథ్యంలోనే.. ఒక హౌస్‌కీపర్ ఇంట్లో నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఆ సొమ్ము రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు ఉండొచ్చని తెలుస్తోంది. ఆ మొత్తాన్ని లెక్కించేందుకు బ్యాంకు అధికారుల్ని రప్పించారని, భద్రత నిమిత్తం పారామిలిటరీ బలగాలను సైతం మోహరించారని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఝూర?ండ్ మంత్రి అలంఘీర్ ఆలం సహాయకుడైన సంజీవ్‌లాల్ ఇంట్లో పనిచేసే వ్యక్తి వద్ద ఈ డబ్బు దొరికింది.

# కమ్యూనిస్టుల ఉనికి పోరాటం

**న్యూఢిల్లీ :** సుత్తి, కొడవలి గుర్తుతో ఎన్నో పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ.. ఇప్పుడు సుత్తి, కొడవలి గుర్తు కోసమే పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్ట్ ఉద్యమాలన్నీ 'ఎరుపు రంగు, సుత్తి, కొడవలి, నక్షత్రం' గుర్తుతోనే జరిగాయి. రష్యన్ విప్లవం తరువాత, సోవియట్ యూనియన్‌కు చెందిన ఈ చిహ్నం.. ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన అనేక కమ్యూనిస్ట్ పార్టీల గుర్తుగానూ మారిపోయింది. భారత్‌లోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) గుర్తు కూడా అదే సోవియట్ చిహ్నం నుండి తీసుకున్నారు. సీపీఎం గుర్తులో ఉండే కొడవలి రైతులను సూచిస్తే, సుత్తి కార్మికులను, నక్షత్రం విప్లవం, కమ్యూనిస్ట్ భావజాలాన్ని సూచిస్తుంది. అయితే, ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఈ గుర్తు సీపీఎంకు దక్కకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి. సీపీఐ ఇటీవలే జాతీయ పార్టీ హోదాను కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 'సీపీఎం'కు సైతం ఇదే గండం వెంటాడుతోంది.భారత్‌లో ఒకప్పుడు బలంగా ఉన్న కమ్యూనిస్ట్ పార్టీలు ఇప్పుడు క్రమంగా మరుగున పడుతున్నాయి. 2004లో వామపక్షాలకు లోక్‌సభలో 59మంది ఎంపీలు ఉండగా, ఇప్పుడు ఐదుగురు మాత్రమే ఉండటం గమనార్హం. పశ్చిమ బెంగాల్, త్రిపురలోనూ తమ పట్టును కోల్పోయాయి. వామపక్షాల నేతృత్వంలోని ప్రభుత్వం ఇప్పుడు కేరళలో మాత్రమే ఉంది. కమ్యూనిస్ట్ పార్టీ మొదటి ఎన్నికల నుండి భారతదేశంలోని ప్రధాన పార్టీలలో ఒకటిగా ఉండేది. ఏ రాష్ట్రంలోనైనా కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి పార్టీగా కూడా నిలిచింది. కమ్యూనిస్టు పార్టీ చీలిక తర్వాత 1964లో సీపీఎం ఏర్పడింది. ఇది క్రమంగా లెఫ్ట్ బ్లాక్‌లో అతిపెద్దదిగా మారింది. 2004వరకు ఎన్నికల్లో ప్రభావం చూపించిన సీపీఎం.. 2009 నుంచి 2019 మధ్య పశ్చిమ బెంగాల్, త్రిపురలో క్రమంగా పట్టు కోల్పోయింది.2009 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఎం పశ్చిమ బెంగాల్‌లో 26, కేరళలో 12, తమిళనాడు, త్రిపురలో రెండేసి, ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి సహా 43 స్థానాలను గెలుచుకుంది. ఆ ఎన్నికల్లో పార్టీ దేశవ్యాప్తంగా 5.66శాతం ఓట్లను సాధించింది. 2009 నాటికి సీపీఎం లోక్‌సభ స్థానాలు 16కు తగ్గాయి. బెంగాల్‌లో తొమ్మిది, కేరళలో నాలుగు, త్రిపురలో రెండు, తమిళనాడులో ఒక సీటు గెలుచుకుంది. కానీ, ఓట్ల శాతంలో (5.33%) మాత్రం అంతగా తగ్గుదల కనిపించలేదు. ఇక, 2014 లోక్‌సభ ఎన్నికల్లో, సీపీఎం కేవలం తొమ్మిది స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. కేరళలో ఐదు, బెంగాల్, త్రిపురలలో రెండు సీట్లు. అయితే, ఈసారి ఆ పార్టీ ఓట్ల శాతం 3.6శాతానికి పడిపోయింది. ఇక, 2019 ఎన్నికల్లో సీపీఎంకు కోలుకోలేని దెబ్బపడింది. లోక్‌సభకు కేవలం ముగ్గురు ఎంపీలను మాత్రమే పంపగలిగింది. తమిళనాడు నుండి ఇద్దరు అభ్యర్థులు, అధికారంలో ఉన్న కేరళ నుండి ఒకరు మాత్రమే. బెంగాల్, త్రిపురలలో లోక్‌సభలో సీపీఎం



ఎంపీల సంఖ్య జీరోగా మారింది. 2004లో 5.66% ఉన్న ఓట్ల శాతం 2019 నాటికి 1.75%కి పడిపోయింది.2024లోక్‌సభ ఎన్నికలు సీపీఎంకు మనుగడ కోసం పోరాటంలా మారాయి. జాతీయ పార్టీ హోదా పోకూడదంటే, సీపీఐ పరిస్థితి రాకూడదంటే సీపీఎం మరిన్ని సీట్లు సాధించి, ఓట్ల శాతాన్ని పెంచుకోవాల్సి ఉంది. లేదంటే, తమ పార్టీ గుర్తు కోల్పోయే ప్రమాదం ఉంది. జాతీయ పార్టీ హోదా కోల్పోకుండా ఉండాలంటే (లేదా పొందాలంటే) కనీసం నాలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీకి రాష్ట్ర పార్టీగా గుర్తింపు ఉండాలి. లేదా దేశంలోని కనీసం మూడు రాష్ట్రాల్లో ఆ పార్టీ 2శాతం చొప్పున ఓట్లు పొందాలి. లేదా సార్వత్రిక ఎన్నికల్లో(అసెంబ్లీ లేదా లోక్‌సభ) నాలుగు అంతకంటే ఎక్కువ రాష్ట్రాల్లో 6శాతం ఓట్లు.. వేర్వేరు రాష్ట్రాల నుంచి కనీసం 4 ఎంపీ సీట్లు సాధించాలి. ఇతర ప్రమాణాలు ఎలా ఉన్నా.. సీపీఎంకి లోక్‌సభలో నాలుగు ఎంపీ సీట్లు మాత్రం లేవు. ప్రస్తుతం ముగ్గురు సభ్యులు మాత్రమే ఉన్నారు. తమిళనాడు నుంచి ఇద్దరు, కేరళ నుంచి ఒకరు ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోలైన ఓట్లలో ఆ పార్టీకి 1.77శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. 25.97శాతం ఓట్లు రాగా, తమిళనాడులో 2.38శాతం ఓట్లు వచ్చాయి.సీపీఎంకు జాతీయ పార్టీ హోదా ప్రమాదంలో పడిన నేపథ్యంలో ఆ పార్టీ నేతలు అప్రమత్తమయ్యారు. ఈ ఎన్నికల్లో ఆ ప్రమాదం నుంచి గట్టెక్కాలనే పట్టుదలతో ఉన్నారు. "ఈ ఎన్నికల్లో వామపక్షాలకు అధికారిక గుర్తు(కొడవలి, సుత్తి, నక్షత్రం) ఉంది. దాన్ని కాపాడుకోవాలంటే పార్టీకి నిర్దిష్ట ఓట్ల శాతం లేదా ఎంపీలు ఉండాలి. లేని పక్షంలో ఎన్నికల సంఘం ఇచ్చే గుర్తులపైనే పోటీ చేయాల్సి ఉంటుంది" అని సీనియర్ నాయకుడు, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఏకే బాలన్ ఇటీవలే వెల్లడించారు. కాగా, సీపీఎంకు ఎదురైన ఈ అస్తిత్వపు ముప్పు పార్టీ చరిత్రలోనే ఇదే తొలిసారి. ఈ ప్రమాదం నుంచి బయటపడేందుకు తమ ఏకైక కంచుకోట అయిన కేరళలో ఓటు షేరింగ్‌ను పెంచుకోవడంపై దృష్టి సారించింది. పరిమిత ప్రభావం ఉన్న ప్రాంతాల్లో వామపక్ష స్వతంత్రులను రంగంలోకి దింపడం వంటి మునుపటి వ్యూహాల మాదిరిగా కాకుండా, సీపీఎం ఇప్పుడు కేరళలోని 20 లోక్‌సభ స్థానాలకుగానూ 15స్థానాల్లో తమ అధికారిక గుర్తుతో పోటీ చేసింది. ఇది తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి తోడ్పడుతుందని సీపీఎం భావిస్తోంది. రెండో దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా గత నెల 26న కేరళలోని మొత్తం 20 స్థానాలకూ పోలింగ్ జరిగింది. వీటి ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## రిజర్వేషన్లను రక్షించేది బీజేపీ మాత్రమే: జేపీ నడ్డా

ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను రక్షించేది బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. సోమవారం నల్గొండలో ఏర్పాటు చేసిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... సనాతన ధర్మాన్ని కాంగ్రెస్ పార్టీ అవహేళన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే దేశం – ఒకే రాజ్యాంగం ఉండాలనేది మోదీ ప్రభుత్వం విధానమన్నారు. కాంగ్రెస్ పాలనలో జమ్ము కశ్మీర్‌కు 70 ఏళ్ల పాటు ప్రత్యేక రాజ్యాంగం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ మోదీ ధైర్యంగా దీనిని రద్దు చేశారన్నారు. పాకిస్థాన్ విషయంలో మోదీ సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. బ్రిటన్‌ను వెనక్కి నెట్టి ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందన్నారు. మోదీ హయంలో బీజేపీ ముందుకు సాగుతోందన్నారు. మోదీ ప్రధాని అయ్యాక భారత్ విలువను ఎన్నో రెట్లు పెంచారన్నారు. మోదీ ఉద్దేశ్యం దేశాభివృద్ధి ఒక్కటే అన్నారు. కాంగ్రెస్ నాయకులు దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు చూస్తున్నారని ఆరోపించారు. మోదీ మంత్రం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని గుర్తు చేశారు. దేశం వెనుకబాటుకు కాంగ్రెస్ కారణమన్నారు. కర్ణాటకలో ఓబీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు.




## లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీకి భంగపాటు : అఖిలేష్ యాదవ్

యూపీలోని కన్నౌజ్ నుంచి బరిలో దిగిన ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సోమవారం కాషాయ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.ప్రతికకూల రాజకీయాలు చేసే వారికి లోక్‌సభ ఎన్నికల్లో భంగపాటు తప్పదని హెచ్చరించారు. కన్నౌజ్ ప్రజలు అభివృద్ధి, పురోగతి, సౌభాగ్యానికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం బీజేపీ ఎంతకైనా దిగజారుతుందని, గెలుపు కోసం ఆ పార్టీ బూటకపు హామీలిచ్చిందని అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇక కోవిడ్ వ్యాక్సిన్ తయారీ కంపెనీ నుంచి బీజేపీ కోట్లాది రూపాయలు దండుకుని ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పడవేసిందని అంతకుముందు అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. యూపీలోని ఇటావాలో అఖిలేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మందులు, ఇతర ఉత్పత్తులను ఎందుకు విక్రయాలకు వారు అనుమతించారని అఖిలేష్ యాదవ్ నిలదీశారు. కొవిడ్ సమయంలో వ్యాపారుల దందాకు వెసులుబాటు కల్పించిన కాషాయ పార్టీ పట్ల ప్రజల్లో పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీని మట్టికరిపించి కేంద్రంలో విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.




## ఢిల్లీ పోలీసులు ఏ అధికారంతో తెలంగాణలో దిగారు... తెలంగాణ తడాఖా చూపిస్తాం

**%ఢిల్లీ పోలీసులు ఏ హక్కుతో గాంధీ భవన్‌కు వచ్చారని ప్రశ్న**
**బీజేపీ వాళ్లకు దమ్ముంటే ప్రజ్వల్ రేవణ్ణని పట్టుకోవాలని సవాల్**
**చాలామంది దొంగ సర్టిఫికెట్లతో పార్లమెంట్‌కు వస్తున్నారని చురక**

ఢిల్లీ పోలీసులు ఏ అధికారంతో తెలంగాణలో దిగారని కాంగ్రెస్ నాయకురాలు, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి ప్రశ్నించారు. వాళ్లు ఏ హక్కుతో గాంధీ భవన్‌కు వచ్చి తమ పార్టీ నేతలపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేస్తే తెలంగాణ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... నెహ్రూ, రాజీవ్ గాంధీ వంటి నేతలు ఇస్రో, ఇక్రిశాట్ నిర్మించారని... బీజేపీ మాత్రం ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తోందన్నారు. రైతులను కారుతో తొక్కించిన కేంద్రమంత్రిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపుల గురించి ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. అలాంటి వ్యక్తి కొడుక్కి బీజేపీ టిక్కెట్ ఇచ్చిందని విమర్శించారు. బీజేపీ వాళ్లకు దమ్ముంటే ప్రజ్వల్ రేవణ్ణని పట్టుకోవాలని సవాల్ విసిరారు. నీరవ్ మోదీ పారిపోయినట్లే రేవణ్ణ పారిపోయాడన్నారు. రేవణ్ణని బలపరిస్తే తనను బలపరిచినట్లేనని మోదీ నిస్సిగ్గుగా చెబుతున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు ఇంత చేస్తుంటే ఎన్నికల అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న ముస్లింలకు మోదీ ప్రధాని కాదా? అని ప్రశ్నించారు. ముస్లింల పట్ల బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. హిందూ ఆలయాలకు ఎందరో ముస్లింలు విరాళాలు ఇచ్చారని పేర్కొన్నారు. చైనా మన గడప తొక్కి ఇంట్లో ఉంటే మోదీ ఎందుకు మాట్లాడటం లేదు? అని ప్రశ్నించారు. చాలామంది దొంగ సర్టిఫికెట్లు పెట్టుకొని పార్లమెంట్‌కు వస్తున్నారని ఆరోపించారు. మోదీకి పెద్ద ఛాతి ఉండటం కాదు... అందులో గుండె, మనసు కూడా ఉండాలన్నారు.



## ఉత్తరాఖండ్‌లో నెలల తరబడి కొనసాగుతున్న దావానలం.. ఐదుగురి మృతి.. 1,145 హెక్టార్లలో అడవి బూడిద!

**గతేడాది నవంబరు 1న అంటుకున్న మంటలు**
**సమీప గ్రామాలకు మంటలు వ్యాపిస్తుండడంతో భయాందోళనలు**
**రేపు వర్షం పడే అవకాశం ఉండడంతో మంటలు అదుపులోకి వచ్చే అవకాశం**

ఉత్తరాఖండ్‌లో సంభవించిన దావానలం ఇప్పటి వరకు ఐదుగురి ప్రాణాలు తీసింది. వీరిలో 65 ఏళ్ల సావిత్రిదేవి కూడా ఉంది. రిషికేష్‌లోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ నిన్న ప్రాణాలు విడిచింది. గ్రామంలోని తన పొలానికి అంటుకున్న మంటలను ఆర్పే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. అడవికి మంటలు అంటుకున్న ఘటనకు సంబంధించి పోలీసులు నలుగురిపై కేసులు నమోదు చేశారు. రేపటి నుంచి ఎల్లుండి వరకు ఉత్తరాఖండ్‌లో వర్షం పడే అవకాశం ఉందని, దావానలాన్ని ఇది అదుపు చేసే అవకాశం ఉందని డెహ్రాడూన్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గతేడాది నవంబర్ 1న అంటుకున్న కార్చిచ్చు ఇంకా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 1,145 హెక్టార్లలోని అడవి కాలి బూడిదైంది. ఈ ఘటనలో ఉత్తరాఖండ్ అటవీ విభాగానికి రూ. 25 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. ఇప్పుడీ మంటలు గ్రామ సమీపాలకు వ్యాపించడంతో గ్రామస్థులు భయాందోళనల మధ్య గడుపుతున్నారు.



# బీజేపీ పాలనలో అచ్చేదిన్ కాదు.. చచ్చేదిన్ వచ్చింది

-మొదటి పేజి తరువాయి

చెప్పారు. ఒక్కటన్న నిజమైందా..? సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అయిందా..? కాలేదు కానీ దేశ్ కా సత్య నాశ్ అయింది. మేకిన్ ఇండియాలో, డిజిటల్ ఇండియాలో ఏమైనా వచ్చిందా..? బేటీ బచావో బేటీ పడావో అన్నారు. కానీ దేశంలో మహిళల మీద అత్యాచారాలే. బాలికలకు రక్షణకు లేకుండా పోయింది. అచ్చేదిన్ వచ్చిందా..? రాలేదు కానీ సచ్చేదిన్ వచ్చింది. పెట్రోల్, డిజీల్ ధరలు పెరిగాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్నాడు. కానీ రెట్టింపు కాలేదు. వికసిత్ భారత్ అయిందా..? జన్ ధన్ యోజన్ వల్ల ఏమన్నా లాభం అయిందా..? మీకు నిజామాబాద్ వాళ్లకు పైసలు వచ్చాయని తెలిసింది. నిజమేనా..? నేను ప్రధాని అయితే ఇంటికి 15 లక్షలు ఇస్తా అని మోదీ అన్నాడు. నిజామాబాద్‌లో బీజేపీ ఎంపీ ఉన్నందుకు 30 లక్షలు, 15 లక్షలు వచ్చాయా..? పదిహేను లేదు పాస్ లేదు అంత వట్టిదే గ్యాస్ అని కేసీఆర్ మండిపడ్డారు.

**కేసీఆర్ చనిపోయే వరకు నా గుండెలోల్లో నిజామాబాద్ ఉంటది**

మోదీ గోదావరిని తీసుకుపోయి తమిళనాడుకు ఇస్తా అంటున్నాడు. యుద్ధం చేద్దామా..? మన గోదావరి మనకే ఉండాలి. ఆ నది మీద నీళ్ల హక్కు మనకు ఉండాలి. ఆ హక్కు కావాలంటే నిజామాబాద్ పులి బిడ్డ బాజిరెడ్డి గెలవాలి. ఈ గ్యాస్ గాళ్లు గెలిస్తే.. ఉన్న గోదావరి ఊసిపోతది. గులాబీ జెండా ఎత్తిన నాడు నా వెంట నిజామాబాద్ జిల్లా ప్రజలు ఉండి జడ్పీ స్థానాన్ని గెలిపించారు. కేసీఆర్ చనిపోయే వరకు నా గుండెలోల్లో నిజామాబాద్ ఉంటది. ఉద్యమాన్ని ఆకాశానికి ఎత్తింది కూడా ఈ గడ్డనే. నేను మీ బిడ్డగా చెప్తున్నా.. బీజేపీ ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర చేతుల కట్టుకుంటారు. మన హక్కుల కోసం నోరు మెదపరు అని కేసీఆర్ దుయ్యబట్టారు.

**వరద కాల్వను నాశనం చేశారు**

ప్రతి జిల్లాకు నవోదయ ఇవ్వాలని 150 ఉత్తరాలు రాస్తే ఒక్క నవదోయ కూడా ఇవ్వలేదు. ఒక్క పాఠశాల ఇవ్వని మోదీకి ఎందుకు ఓటు వేయాలి. మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదు. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని మోదీకి ఎందుకు ఓటేయాలి. బీజేపీ వాళ్లు గెలిస్తే ఏం రాదు.. ఒకసారి ఆలోచించాలి. నిజామాబాద్ జిల్లా ఒకప్పుడు బంగారం జిల్లా. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పూర్తిగా ఎండబెట్టారు. నిజాం సాగర్‌ను మునగొట్టారు. గుత్ప– అలీసాగర్ ప్రాజెక్టు రాలేదు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజాం సాగర్‌ను మల్లన్న సాగర్‌కు లింక్ చేసుకున్నాం. కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయి. శ్రీరాం సాగర్ పునరుజ్జీవం ప్రాజెక్టు పెట్టుకున్నాం. వరద కాల్వను రిజర్వాయర్‌గా చేసుకున్నాం. ఈ ముఖ్యమంత్రి వచ్చాక వరద కాల్వను నాశనం చేశారు. కరెంట్ కోతలు ఉన్నాయి. కానీ కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ బ్రహ్మాండగా ఇస్తున్నామని అంటున్నారు. అదంతా తప్పు అని కేసీఆర్ మండిపడ్డారు.

**ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కాదా..?**

గత ఐదు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపించింది. ఒక్క గ్యారెంటీ కూడా అమలు కాలేదు. కల్యాణ లక్ష్మి తులం బంగారం వచ్చిందా..? వడ్లు కొనడం లేదు. 500 బోనస్ లేదు. బోనస్ బోగస్ అయిపోయింది. పాత ధర కూడా ఇవ్వడం లేదు. తడిసిపోయిన ధాన్యం కొనే దిక్కు లేదు. విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. మేం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కో విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చాం. అది కూడా బంద్ పెట్టారు. కేసీఆర్ కిట్, సీఎంఆర్‌ఎఫ్ బంద్ పెట్టారు. నేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడంలేదు. నేతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. పరిశ్రమలు తరలిపోయే పరిస్థితి వస్తుంది. ఐదు నెలల్లోనే ఎందుకు మారిపోయింది.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కాదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.

**కేసీఆర్ బస్సెక్కి గర్జన జెయ్యంగనే..**

**ముఖ్యమంత్రికి వణుకుడువెట్టి రైతుబంధు ఏస్తున్నడు**

కేసీఆర్ రథం ఎక్కంగనే రాష్ట్రంలో ప్రభుత్వానికి దెయ్యం వదిలిందని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అన్నారు. కేసీఆర్ బస్సెక్కి గర్జన జెయ్యంగనే దెబ్బకు దెయ్యం వదిలి బంద్‌వెట్టిన రైతుబంధు మళ్ల ఏస్తున్నరని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేస్తున్న కేసీఆర్.. సోమవారం రాత్రి నిజామాబాద్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు గుప్పించారు.

'ఇన్నాళ్లు బంధువెట్టిన రైతుబంధును మళ్ల ఇయ్యాల మొదలువెట్టింర్రు. మరె ఇన్నాళ్లు బంధువెట్టి ఇప్పుడెందుకు ఏస్తున్నరు..? కేసీఆర్ రథం ఎక్కంగనే దెబ్బకు దెయ్యం వదిలింది. కేసీఆర్ బస్సెక్కి గర్జణ చేసిండు కాబట్టి రైతుబంధు పడుతున్నది. పోరాడితే తప్ప ఏదీ జరగదు. అందుకే మీకు చెప్తున్న.. తెలంగాణ శక్తి బీఆర్ఎస్, తెలంగాణ బలం బీఆర్ఎస్, తెలంగాణ గళం బీఆర్ఎస్, తెలంగాణ దళం బీఆర్ఎస్. ఇయ్యాల బీఆర్ఎస్ పిడికిలి బిగిస్తెనే దెయ్యం వదిలి, ముఖ్యమంత్రికి వణుకుడువెట్టి రైతుబంధు ఏస్తున్నడు' అని కేసీఆర్ అన్నారు. 'ఇప్పుడు రైతుబంధు ఏస్తున్నరు కానీ ముందుముందు దెబ్బపెడతరు గ్యారంటీగ. ఐదెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నోళ్లకు రైతుబంధు ఎయ్యరట. ఎందుకు ఆరెకరాలు ఉన్నోళ్లు ఏం పాపం చేసింర్రు..? ఏడెకరాలోళ్లు ఏం పాపం జేసింర్రు..? వాళ్లకు రైతుబంధు ఎయ్యరట. ఈ ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన గ్యారంటీలన్నింటిని అమలు చేయించాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలె. బీఆర్ఎస్‌కు శక్తి ఉంటెనే తెలంగాణకు శక్తి ఉంటది' అని కేసీఆర్ చెప్పారు.

**దేవుడి గుళ్లకాడ ఒట్లు, కేసీఆర్ మీద తిట్లు తప్ప ముఖ్యమంత్రికి ఇంకేం పనిలేదు**

దేవుడి గుళ్లకాడ ఒట్లు, కేసీఆర్ మీద తిట్లు తప్ప ముఖ్యమంత్రికి వేరే ఏం పనిలేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేస్తున్న కేసీఆర్.. ఇవాళ నిజామాబాద్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ పార్క్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు మెడలు వంచాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిస్తే రాష్ట్రంలో మహిళలందరికీ రూ.2,500 చొప్పున ఇస్తమన్నరు. మరె రూ.2,500 వచ్చినయా..? రాలేదా..? నిజామాబాదోల్లకు వచ్చినయటగా..? రాలేదా..? మరె రావాల్నంటె ఏంజెయ్యాలె..? పిడికిలి బిగించాలె. పోరాటం జెయ్యాలె. మెడలు వంచాలె. కరెంటు సక్కగ రావాలన్నా, వాళ్లిచ్చిన హామీలు నెరవేరాలన్నా, ఇయ్యాల దెబ్బకు భయపడి రైతుబంధు ఏసినట్లుగా.. వాళ్లిచ్చిన గ్యారంటీలన్నింటిని అమలు చేయాలన్నా బీఆర్ఎస్ గెలువాలె. ఓ ముఖ్యమైన మాట.. ఎనకటికి ఒగాయన చెప్పిండాట. 'రేపు మా ఇంట్ల లడ్డూల భోజనం' అని. ఎప్పుడు జూసిన గదే ఉంటది. ఎన్నడుపోయినా రేపు అనే ఉంటది. ఇప్పుడు ఏం జెప్తున్నడు ముఖ్యమంత్రి..? కేసీఆర్ లక్ష రూపాయల రుణం మాఫీ జేసిండుగా.. ఇగ మేం రూ.2 లక్షల రుణం మాఫీ చేస్తం అని చెప్తున్నడు. డిసెంబర్ 9 నాడే మాఫీ చేస్తం అన్నడు. మరె మాఫీ అయ్యిందా..? రేపు రూ.2 లక్షల రుణమాఫీని కక్కించేదాకా బీఆర్ఎస్ కొట్లాడాలె. బీఆర్ఎస్ కొట్లాడాలె అంటే నిజామాబాద్‌లో బాజీరెడ్డి గోవర్ధన్‌రెడ్డి గెలువాలె' అని కేసీఆర్ అన్నారు. 'ముఖ్యమంత్రి ఏడికిపోతే ఆడ ఒట్లు పెడుతున్నడు. బాసరకు పోయి సరస్వతి అమ్మవారి మీద ఒట్టువెట్టిండు. యాదాద్రికి పొయ్యి ఒట్టు వెట్టిండు. ఆయనకు వేరే ఏం పనిలేదు. దేవుడి గుళ్లకాడ ఒట్లు, కేసీఆర్ మీద తిట్లు. ఇదే జరుగుతుంది. మీ అందరికి నేను ఒక్కటే మనవి చేస్తున్నా. నేను ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన. తెచ్చిన తెలంగాణను ఒక పొదరిల్లులాగా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసిన. అన్ని వర్గాలను ఆదుకున్నం. నిజామాబాద్‌లో బీడీ కార్మికులు ఎక్కువగా ఉంటరు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, టీడీపీ హయాంలో ఎవడన్నా ఏకాణ ఇచ్చిండా బీడీ కార్మికులకు..? ఎవ్వలు గూడా ఇయ్యలే. బీడీ కార్మికులకు రూ.2 వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకున్నం. బీడీ కార్మికులను కాపాడినం. వాళ్ల టేకాదార్లకు కావాలంటే కూడా ఇచ్చినం. బీడీ కార్మికులంతా ఇయ్యాలా బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలె. మీ నీతి నిజాయితీ చూపించి బీఆర్ఎస్‌ను దీవించాలె' అని కోరారు. 'నరేంద్రమోదీ బీడీ కార్మికులకు ఏమన్నా ఇచ్చిండా. బీడీ కార్మికులకు ఒక్క తెలంగాణలనే పెన్షన్ ఇస్తరు. దేశంలో మరే రాష్ట్రంలో ఇయ్యరు. కాబట్టి మీ అందరికి మనవి చేస్తున్నా. ఈ బీజేపీ, కాంగ్రెస్ చెప్పేదంతా ట్రాష్. వట్టిదే. కాబట్టి మనం ముందుకు పోవాలె.. మన నీళు కాపాడుకోవాలె.. మన బతుకులు కాపాడుకోవాలె.. తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఇంకింత తెలివికి తెచ్చుకోవాలె.. కరెంటు కోతలు పోవాలె.. చదువుకునే పిల్లలకు న్యాయం జరగాలె.. ఇయ్యన్నీ జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలువాలె' అని బీఆర్ఎస్ అధినేత అన్నారు.

**నేను హిందువును.. తెలంగాణ ప్రజల ఆత్మబంధువును**

నేను కూడా హిందువునే.. నేను హిందువును కాదని కాదు.. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యావత్ ప్రజల ఆత్మబంధువు కేసీఆర్ అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఏ ఒక్క వర్గానికో కాదు.. తెలంగాణలో ఉన్న ప్రజలందరూ బాగుపడాలి.. అన్ని వర్గాలు మంచిగా ఉండాలని కేసీఆర్ అన్నారు.

మీ అందరికీ నేను చెప్పేది ఒక్కటే.. యువకులు ఆవేశంలో ఓటు వేయకుండా ప్రజాస్వామ్య పరిణితితో, విజ్ఞతతలో ఆలోచించి ఓటు వేయాలి. ఈ రాష్ట్ర భవిష్యత్ ఎవరి చేతిలో ఉంటే బాగుంటుందో అని కూలంకషంగా చర్చించి, ఓటు వేయాలి. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి. నేను కూడా హిందువునే. నేను హిందువును కాదని కాదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యావత్ ప్రజల ఆత్మబంధువు కేసీఆర్. ఏ ఒక్క వర్గానికో కాదు.. తెలంగాణలో ఉన్న ప్రజలందరూ బాగుపడాలి. అన్ని వర్గాలు మంచిగా ఉండాలి. హిందూ %–% ముస్లిం భాయ్ భాయ్ ఉండాలి. అందరం కలిసి బతకాలి. దాంట్లోనే గొప్పతనం, దాంట్లోనే బలం ఉంటది. కానీ ప్రజలను విడదీసేలా మతవిద్వేషాలు రెచ్చగొడితే లాభం ఉండదు. మీ ఎంపీ నోరు తెరిస్తే ఎటువంటి మాటలు ఉంటాయో, గందరగోళం ఉంటదో తెలుసు. అన్ని విషయాల్లో మోదీని వ్యతిరేకించిన కాబట్టి నా బిడ్డ కవితను కూడా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. నేను భయపడను. కాంప్రమైజ్ కాను. ఎట్టి పరిస్థితుల్లో పోరాటం చేస్తా తప్ప కేసీఆర్ ఏనాడు కూడా లొంగిపోలేదు. ఇప్పుడు కూడా లొంంగిపోయే ప్రసక్తే లేదు. ఆరు నూరైనా సరే లొంగిపోను అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

**14 ఎంపీ స్థానాలు గెలిస్తే కేంద్ర రాజకీయాల్లో తెలంగాణ కీలకం**


మోదీకి మెజార్టీ వస్తలేదు. ఎన్డీఏ కూటమికి 250 కంటే మించి సీట్లు రావు. మనం 14 ఎంపీ స్థానాలు గెలిస్తే కేంద్ర రాజకీయాల్లో తెలంగాణ కీలకంగా మారుతుంది. బీజేపీ, కాంగ్రెస్ గవర్నమెంట్ రాదు. ప్రాంతీయ శక్తులే ఏర్పాటు చేసే గవర్నమెంటే వస్తది. అప్పుడు మనది కీలక పాత్ర అయితది. ఈ రాష్ట్రంలో బీజేపీ వారిని ఓడించింది బీఆర్ఎస్సే. కాంగ్రెస్ పార్టీ కాదు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కైతాయి.. ఆ మోసం కూడా చేస్తరు. కాబట్టి ఇప్పుడు రైతులకు రైతుబంధు ఎలా వేస్తున్నారో.. అలానే అన్ని హామీలు అమలు కావాలంటే.. బీఆర్ఎస్ అయితేనే పేగులు తెగేదాకా కొట్లాడుతది. బాజిరెడ్డిని గెలిపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నా అని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# గత సర్కారే కారణం!

-మొదటి పేజి తరువాయి

నిపుణుల కమిటీ అడిగిన ఓ కీలక ప్రశ్నకు నీటిపారుదల శాఖ ఈ మేరకు సమాధానమిచ్చింది. 2019లో మేడిగడ్డ బ్యారేజీ ప్రమాద సంకేతాలిచ్చినా, ప్రాజెక్టు యంత్రాంగం సకాలంలో మరమ్మతులు, నిర్వహణ, పర?యవేక్షణ(ఓ అండ్ ఎం) చేపట్టకపోవడంతోనే బ్యారేజీ పియర్లు, ర్యాఫ్ట్ కుంగిపోయాయని మరో ప్రశ్నకు సమాధానమిచ్చింది. సుందిళ్ల బ్యారేజీ 2019లో ప్రమాద సంకేతాలిచ్చినా, మరమ్మతులు నిర్వహించడంతో ఆ తర్వాతికాలంలో పరిస్థితి క్షీణించలేదని వెల్లడించింది. బ్యారేజీలోని 46, 52, 50, 33 గేట్ల వద్ద సీపేజీ ఏర్పడగా, పీయూ గ్రౌంటింగ్ ద్వారా పూడ్చివేశారని, బ్యారేజీ దిగువన చెల్లాచెదురైన సీసీ బ్లాకులను మళ్లీ పూర్వ స్థితికి తెచ్చినట్టు నిపుణుల కమిటీకి తెలియజేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల్లోని లోపాలపై అధ్యయనం జరిపి, పరిష్కారాలను సూచించడానికి చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో నిపుణుల కమిటీని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. గత మార్చిలో రాష్ట్రంలో రెండోసారి పర్యటించిన కమిటీ .. నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ(జనరల్) జి.అనీల్‌కుమార్‌కి 25 ప్రశ్నలను అందించగా, ఆయన ఈ మేరకు రాతపూర్వకంగా బదులిచ్చారు.



**బ్యారేజీలు తాత్కాలిక నిల్వకే !**

వరదల సమయంలో తాత్కాలికంగా నీళ్లను నిల్వ చేసి మళ్లించడం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్మించినట్టు అయ్యర్ కమిటీకి రాష్ట్ర నీటిపారుదల శాఖ తెలిపింది. గోదావరి నుంచి మళ్లించి త్కాలికంగా నిల్వ చేసిన నీళ్లను..మేడిగడ్డ బ్యారేజీ నుంచి అన్నారం బ్యారేజీకి...అక్కడి నుంచి సుందిళ్ల బ్యారేజీ.. అక్కడి నుంచి ఎల్లంపల్లి బ్యారెజీకి.. అక్కడ నుంచి మిడ్‌మానేరు జలాశయానికి తరలించి కాళేశ్వరం ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన ఆయకట్టుకు సరఫరా చేయడమే బ్యారేజీల ముఖ్య ఉద్దేశమని వెల్లడించింది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి ముఖ్య ఉద్దేశాలను తెలపాలని కమిటీ కోరగా, ఈ మేరకు బదులిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలను నిర్మాణం పూర్తైన నాటి నుంచి గతేడాది అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుంగే వరకు.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిరంతరం పూర్తిగా నీటితో నింపిపెట్టారు. దీనికి విరుద్ధంగా కేవలం వరదల సమయంలో తాత్కాలికంగా నీళ్లను నిల్వ చేయడానికే బ్యారేజీలను నిర్మించినట్టు ఇప్పుడు నీటిపారుదల నిపుణుల కమిటీకి బదులివ్వడం ఆశ్చర్యకరంగా మారింది.

## లోక్ సభ ఎన్నికల్లో హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ షురూ..

-మొదటి పేజి తరువాయి

అయితే రాష్ట్రవ్యాప్తంగా హెూమ్ ఓటింగ్ వేయడానికి 24,000 మందికి పైగా అప్లై చేసుకుంటే 23 వేల మందికి మాత్రమే అవకాశం కల్పించింది ఎలక్షన్ కమిషన్. మరో వెయ్యి మందికి వివిధ కారణాలవల్ల రిజెక్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ఎలా సాగుతుందో ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు సిఈఓ వికాస్ రాజ్. ఇందులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడానికి హైదరాబాద్ అబిడ్స్?లో ఉన్న ఓ పాఠశాలలో ఫెసిలిటేషన్ సెంటర్స్?ను సందర్శించి స్ట్రాంగ్ రూమ్, డేటా ఎంట్రీ, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఎంతమంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగుల కోసం వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మే 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వారిగా ఈవీఎం రాండమైజేషన్ జరిగిందని, బ్యాలెట్ కమిషనింగ్ ప్రక్రియ మొదలు అయిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు త్రాగునీరు, షెడ్స్, మెడికల్ బృందాలు, షామియాన, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశించామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఎవ్వరికీ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివారం వరకు హెూమ్ ఓటింగ్ 50 శాతం కంటే ఎక్కువగా పూర్తయిందని తెలిపారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తప్పకుండా ఇంటి నుండి ఓటు వేసేందుకు ముందుకు రావాలని సూచించారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా ఫేసిలిటెషన్ సెంటర్లును ఏర్పాటు చేశారు. అదే విధంగా హెూం ఓటింగ్ పక్రియా కూడా కొనసాగుతుందని ఇప్పటి వరకు రెండు పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటుగా కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోస్టల్ బ్యాలెట్ కూడా వినియోగిచుకుంట్లు తెలిపారు. హెూమ్ ఓటింగ్?లో ఆదివారం నాటికి 571 ఓటర్లకుగానూ 479 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల రోజు ప్రతి ఒక్కరూ ఓటు వేసేందుకు పోలింగ్ స్టేషన్?లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఓటు ప్రజాస్వామ్యం మనుగడకి వారి వారి బాధ్యతను గుర్తు చేస్తుందని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవడానికి రెండు లక్షల నలభై వేల మందికి పైగా అప్లై చేసుకుంటే ఆదివారం వరకు కేవలం 33,000 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవడానికి మరొక రెండు రోజులే సమయం ఉండడంతో ప్రతి ఒక్కరూ త్వరితగతిన వినియోగించుకోవాలని ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక హెూమ్ ఓటింగ్ మాత్రం 23,000 మంది ఓటర్లు ఉంటే 15,000 మంది ఇప్పటికే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పూర్తిస్థాయి ప్రక్రియ అయ్యే లోపు అటు పోస్టల్ బ్యాలెట్ ఇటు హెూం ఓటింగ్ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటారా లేదా అన్నది చూడాల్సి ఉంటుంది.

## లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదు.

-మొదటి పేజి తరువాయి

మాట్లాడలేదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీలోనే లేదన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 35 కోట్ల మంది మహిళలు ప్రయాణించారని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ తీసుకుంటున్నాయని వెల్లడించారు. దాదాపు 50 లక్షల కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని పొందుతున్నాయన్నారు. కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహం ఈ నెల 13వ తేదీ వరకు ఇలాగే కొనసాగాలని... సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్‌పై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. సోమవారం ఆయన అంబర్‌పేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంబర్ పేటలో కబ్జాలను వీహెచ్ అడ్డుకున్నారని కితాబునిచ్చారు. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటలోనే తాము బతుకమ్మ పండుగను నిర్వహిస్తామని తేల్చి చెప్పారు. గత కాంగ్రెస్ పాలనలోనే ఓఆర్‌ఆర్, ఫార్మా పరిశ్రమలు వచ్చాయన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి నీటిని తీసుకువచ్చామన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు రావడానికి కారణం కాంగ్రెస్సే అన్నారు.

## దద్దమ్మలు, సన్నాసులు అంటే ఊరుకునేది లేదు

-మొదటి పేజి తరువాయి


నరేంద్రమోదీ పెట్టుబడిదారులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అడ్రస్ ఉండదన్నారు. కారు షెడ్డు నుంచి ఇక బయటకు రాదన్నారు. ఓట్లు అడగడం వరకే కాదని, కాంగ్రెస్ గతంలో ఎలా సేవ చేసిందో భవిష్యత్తులో కూడా అలాగే చేస్తుందని హామీ ఇచ్చారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే అప్పులమయం చేశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్నామన్నారు. తాము ఇప్పటికే 65 లక్షల మందికి రైతుబంధు ఇస్తే... ఇవ్వలేదంటూ కాకి అరిచినట్లు అరుస్తున్నారని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. అబద్దాల పునాదుల మీద బ్రతికిన కేసీఆర్ లక్ష్యం మాపై బురదజల్లడమేనని విమర్శించారు. రూ.1400 కోట్లతో ప్రాజెక్టులు కట్టి చుక్క నీరు రాకుండా చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు.

## రేవంత్ రెడ్డి హిందువుగా చెప్పుకోవడాన్ని ఖండిస్తున్నాం... క్షమాపణ చెప్పాలి

**ముఖ్యమంత్రి పవిత్రమైన అక్షితలను అవమానిస్తున్నారని ఆగ్రహం**

**హిందువుల మనోభావాలను దెబ్బతీశాడని మండిపాటు**

**రాజ్యాంగానికి విరుద్ధంగా ముస్లిం రిజర్వేషన్లు అంటున్నారని ఆరోపణ**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువుగా చెప్పుకోవడాన్ని తాము ఖండిస్తున్నామని... ఆయన హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి పవిత్రమైన అక్షితలను అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నైతికంగా ఆయనకు హిందువుగా చెప్పుకునే అర్హత లేదన్నారు. హిందువుల మనోభావాలను ఆయన దెబ్బతీశారన్నారు. శ్రీరాముడన్నా... హిందూ దేవుళ్లన్నా కాంగ్రెస్ పార్టీకి ఎందుకు అంత ద్వేషమో చెప్పాలని ప్రశ్నించారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ముస్లిం రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి సమర్థిస్తున్నారని విమర్శించారు. ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ పాకులాడుతోందని విమర్శించారు. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాల పట్ల కాంగ్రెస్ నేతలు అసభ్యపదజాలంతో విరుచుకుపడటం సరికాదన్నారు. తెలంగాణలో మాత్రమే కాదని, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.

## సంపాదకీయం

# నిర్దిష్ట కార్యాచరణకు నాంది కమ్యూనిజం

కమ్యూనిస్టు విప్లవం గురించి పాలక వర్గాలను భయపడనివ్వండి. కార్మికవర్గానికి వారి సంకెళ్లు తప్ప పోయేదేమీ లేదు. వారు గెలుచుకొనేందుకు తమదైన ప్రపంచం ఉంది. అన్ని దేశాల కార్మికులూ ఐక్యం కండి అన్న పిలుపు గురించి తెలిసిందే. సరిగ్గా 175సంవత్సరాల క్రితం 1848 ఫిబ్రవరి 21న తొలిసారిగా ముద్రితమైన కమ్యూనిస్టు ప్రణాళికలో కారల్ మార్క్స్-ఫెడరిక్ ఎంగెల్స్ రాశారు.పైకి ఎవరెన్ని చెప్పినా, మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా ఇప్పటికీ ఆ ప్రణాళిక పాలకవర్గాలను భయపెడుతూనే ఉంది. ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డే రోజున ప్రపంచమంతటా కార్మికవర్గం దాన్ని పఠించింది. ప్రపంచ చరిత్రలో ఏ గ్రంధాన్ని ఇలా చదివి, చర్చించి ఉండరు. కమ్యూనిస్టు ప్రణాళిక ప్రచురణకు ముందు ప్రజాస్వామ్యం, విముక్తి కోసం అనేక పోరాటాలు, విప్లవాలు జరిగాయి. అప్పటివరకు జరిగింది ఒక ఎత్తుకాగా వాటికి ఒక దశ, దిశ నిర్దేశం చేస్తూ నిర్దిష్ట కార్యాచరణకు నాంది పలికింది కమ్యూనిస్టు ప్రణాళిక.అమెరికాలోని సెంటినల్ రికార్డ్ అనే వెబ్ పత్రిక మే ఎనిమిదవ తేదీన కమ్యూనిజం విజయం అనే శీర్షికతో బ్రాడ్లే గిట్జ్ అనే విశ్లేషకుడు రాసిన అంశాన్ని ప్రచురించింది. అదేమీ సానుకూల వైఖరితో చేసిన పరిశీలన కాదు. పేరులో ఏమున్నది పెన్నిధి అన్నట్లుగా పదాలను, వాటికి అర్ధాలను ఎటుతిప్పి ఎటు చెప్పినా చివరికి కమూనిస్టులు చెప్పిన దాన్నే చెబుతున్నారుగా అని ఉక్రోషంతో పెట్టిన శీర్షిక అనిపించింది. భిన్నత్వం, న్యాయం లేదా ధర్మం, అంతర్గహణం (డిఇఐ) అని బైడెన్ ప్రభుత్వం, విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించినప్పటికీ వెనుక ద్వారం నుంచి కమ్యూనిస్టు భావజాలాన్ని ప్రవేశపెట్టినట్లే.సమానత్వం అన్నది న్యాయం నుంచి పుట్టిందే. గత రెండువందల సంవత్సరాలు అంతకు ముందు నుంచి అమెరికాలో చెబుతున్న హక్కుల సమానత్వానికి కారల్ మార్క్స్, లెనిన్, ఇతర కమ్యూనిస్టు సిద్ధాంతవేత్తలు చెప్పిన పర్యవసానం లేదా ఫలితాల సమానత్వానికి వైరుధ్యం ఉంది. అని ఆ విశ్లేషణలో పేర్కొన్నారు.మన దేశంలో దున్నేవాడికే భూమి అన్న నినాదం ఇచ్చారు కమ్యూనిస్టులు. దున్నగలిగేవాడికే భూమి అన్నది తమ వైఖరని భూసమస్య ప్రధాన చర్చగా ఉన్నప్పుడు బీజేపీ నేతలు చేప్పేవారు. సోషలిజం, తరువాత కమ్యూనిజం తమ అంతిమ లక్ష్యమని కమ్యూస్టులు చెప్పే సంగతి తెలిసిందే. జనం ఈ నినాదాల పట్ల ఆకర్షితులవటాన్ని గమనించి తామే సోషలిజాన్ని తీసుకువస్తామని కాంగ్రెస్ పార్టీ ఆవడి ఏఐసిసి సమావేశంలో తీర్మానించింది. బీజేపీ కూడా ఆ నినాద ప్రభావాన్ని తప్పించుకోలేక తాము గాంధేయ సోషలిజం తెస్తామని చెప్పింది. అదే మాదిరి భూ పోరాటాలు అవసరం లేకుండా భూ సంస్కరణలను తామే అమలు జరుపుతామని, భూమిని పంచుతామని కాంగ్రెస్ బూటకపు సంస్కరణలకు తెరతీసింది. ఇప్పుడు కమ్యూనిస్టులు తప్ప మిగతా పార్టీలేవి భూ సమస్య గురించి మాట్లాడటం లేదు. సోషలిస్టు నినాదం జనాన్ని ఆకర్షించిన కారణంగానే ఐరోపాలోని పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షేమ పథకాలు, సబ్సిడీల వంటి చర్యలతో అక్కడి పాలకవర్గాలు కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టేందుకు చూశారు. తరువాత అనేక దేశాల్లో వాటిని అమలు జరపాల్సి వచ్చింది. చివరికి నరేంద్రమోడీ ముందుకు తెచ్చిన అచ్చేదిన్ నినాదం కూడా అలాంటిదే. అసమానతలు పెరిగి జనజీవనం దిగజారుతున్న క్రమంలో మంచి రోజులు తెస్తానంటే తప్ప బీజేపీ చెప్పే మత సిద్ధాంతాలకు ఓట్లు రాలవని తెలిసే జనాన్ని వంచించేందుకు ఇలాంటి నినాదాలను ముందుకు తెస్తున్నారు. రాజకీయాలకు తోడు జనాన్ని చీల్చేందుకు, మత్తులో ముంచి వర్గ దృక్పథం వైపు చూడకుండా చూసేందుకు మతాన్ని ముందుకు తెస్తున్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక, సిద్ధాంతాల మీద గందరగోళం సృష్టించే, తప్పుదారి పట్టించే ఎత్తుగడలతో నిరంతరం వక్రీకరణ దాడి జరుగుతూనే ఉంది. అమెరికాలో న్యూయార్క్, లాస్‌ఏంజల్స్ తరువాత మూడో పెద్ద నగరమైన చికాగో మేయర్‌గా పురోగామివాది బ్రాండన్ జాన్సన్ ఏప్రిల్ నాలుగవ తేదీన ఎన్నికయ్యాడు. చికాగో టీచర్స్ యూనియన్, కార్మిక నేతగా పని చేస్తున్నారు. మే పదిహేనవ తేదీన ప్రమాణ స్వీకారం చేశాడు. యాభై మంది కౌన్సిలర్లలో నగర చరిత్రలో పురోగామి వాదులు ఎక్కువగా ఎన్నికైన సందర్భమిదే. నిబంధనల ప్రకారం నగర పోలీసు కమిషనర్ పదవికి నగరంలోని 22 పోలీసు డివిజన్ల నుంచి వివిధ సామాజిక తరగతుల సమూహాల నుంచి ఎన్నికైన 60మంది కమిటి ముగ్గురు అధికారుల పేర్లను ఎంపిక చేసి సిఫార్సు చేస్తే వారిలో ఒకరిని మేయర్ ఎంపిక చేస్తారు. పోలీసు విభాగాన్ని కూడా ప్రజాస్వామ్యపద్ధతుల్లో పనిచేసేట్లు చూస్తున్నారు. వచ్చే ఏడాది పాఠశాలల కమిటీలను కూడా ఎన్నికల ద్వారా నింపుతారు.ప్రజా ఉద్యమాల ప్రభావం, ప్రజానుకూల రాజకీయాలు, ఎన్నికల పట్ల పౌరుల ఉత్సాహంతో చికాగో నగరం మరింత ప్రజాస్వామిక వాతావరణంలో పురోగమించనుంది. ఇటీవలి కాలంలో అనేక నగరాలలో పురోగామి శక్తులు మేయర్లుగా ఎన్నిక అవుతున్నారు. వారంతా ప్రజా ఉద్యమాలలో పని చేసి ప్రజాదరణ పొందిన వారే. చికాగోలో గతంలో అధికారంలో ఉన్న వారు అనుసరించిన విధానాల ఫలితంగా ధనికులకు మెరుగైన వసతులు, కార్మికులకు దుర్భరపరిస్థితులు, అవినీతి, అక్రమాలు, నేరాలతో జనం విసిగిపోయారు. కేంద్రం, రాష్ట్రాల నుంచి నిధులను రాబట్టి నగర జీవనాన్ని మెరుగుపరచాలన్న ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఎన్నికల్లో పురోగామి శక్తులు నెగ్గారు. నగరంలోని 50వార్డులకు గాను జాన్సన్ మద్దతుదారులు 29మంది గెలిచారు. ఆఫ్రికన్-అమెరికన్ ఓటర్లలో 80శాతం, తెల్లవారిలో 39, లాటినోలలో 49శాతం మంది వారికి ఓటు వేశారు. ఇటీవలి కాలంలో ఆసియన్-అమెరికన్ జనాభా కూడా పెరుగుతోంది. ఎన్నికైన వారిలో ఆరుగురు డెమోక్రటిక్ సోషలిస్టులు కూడా ఉన్నారు. వారి నేత బెర్నీ శాండర్స్ రెండు సార్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఏప్రిల్ 23వ తేదీన ఐరోపా దేశమైన ఆస్ట్రియాలోని సాల్జ్‌బర్గ్ రాష్ట్ర ఎన్నికల్లో కమ్యూనిస్టులు(కెపిఓ) 11.7శాతం ఓట్లు సంపాదించారు. ఐదు సంవత్సరాల క్రితం వారికి వచ్చిన ఓట్లు కేవలం 0.4శాతమే. మితవాదానికి కేంద్రంగా ఉన్న ఇక్కడ ఇన్ని ఓట్లు రావటం పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. కెపిఓ ప్లస్ పేరుతో స్వతంత్రులను కూడా కలుపుకొని ఒక మ్యూజియంలో గైడ్‌గా పని చేస్తున్న 34 సంవత్సరాల కె మైఖేల్ డంకల్ అనే కార్మికుడి నేతృత్వంలో పార్టీ పోటీ చేసింది. మొదటి స్థానంలో ఉన్న పార్టీకి 30, రెండో స్థానంలో ఉన్న పార్టీకి 25శాతం చొప్పున వచ్చాయి. డంకల్ గతంలో గ్రీన్స్ పార్టీలో పని చేశాడు. వర్గ రాజకీయాలను అనుసరించటం లేదని, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కూడా లేదని 2017లో రాజీనామా చేసి కమ్యూనిస్టులతో కలిశాడు. తరువాత 2019లో స్లాజ్‌బర్గ్ నగర ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిచాడు. కమ్యూనిస్టు పార్టీ ఓట్లు అంతకు ముందున్న 1.19 నుంచి 21.5శాతానికి పెరిగాయి. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఆస్ట్రియాలో నాలుగో పెద్ద నగరమైన ఈ నగరమేయర్‌గా ఒక కమ్యూనిస్టు ఉండబోతున్నట్లు విశ్లేషణలు వెలువడ్డాయి. దేశమంతటా పార్టీ ఓటింగ్ 2019లో ఒకటి నుంచి ఏడు శాతానికి పెరగ్గా 1959 తరువాత 2024 ఎన్నికల్లో తొలిసారిగా పార్లమెంటులో కూడా ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది. ఇళ్ల సమస్య, అద్దెలు, ఇంథన ధరల పెరుగుదల వంటి రోజువారీ కార్మికుల సమస్యల మీద కేంద్రీకరించి పార్టీ ప్రజల అభిమానం పొందింది. అధికార కూటమి జనం నుంచి దూరమైంది. 2021లో జరిగిన ఎన్నికల్లో దేశంలో రెండో పెద్ద నగరమైన గ్రాజ్ మేయర్‌గా కమ్యూనిస్టు ఎన్నికయ్యాడు. గ్రీసులో జరిగిన విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష భావజాలం కలిగిన వారు 35శాతం ఓట్లు తెచ్చుకున్నారు. వరుసగా రెండవ ఏడాది ఈ ఆదరణ లభించింది. ఈ వీధులు ఎవరివి? మావే, ఈ భూములు ఎవరికి, స్థానికులం మావే, వేరే వారికి అప్పగించటాన్ని అంగీకరించం అంటూ అమెరికాలోని మినియాపోలీస్‌లో జరిపిన ప్రదర్శనల్లో స్థానికులు కమ్యూనిస్టు, సోషలిస్టు పతాకాలను చేబూని నినదించారు. పురోగామి శక్తులు ఎన్నికల పోరాటాలతో పాటు ప్రజా ఉద్యమాల్లోనూ ముందుంటున్నారు. లాటిన్ అమెరికాలో రాగల ముప్పును గురించి కూడా హెచ్చరిస్తున్నారు. తమ దేశ ప్రజాస్వామ్య భవిష్యత్ ప్రమాదంలో పడిందని చిలీ కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించింది. దేశ నూతన రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన 50మంది సభ్యుల సభకు మే ఏడవ తేదీన జరిగిన ఎన్నికల్లో మితవాద, తీవ్రవాదుల పార్టీలకు చెందిన వారు 33మంది ఎన్నికకావటాన్ని కమ్యూనిస్టు పార్టీ ఉటంకించింది. ఆ ఎన్నికల్లో రెండు స్థానాలను పొందిన పార్టీకి ఎనిమిదిశాతం ఓట్లు వచ్చాయి.

# విప్లవ బాణం అల్లూరి

విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు గురించి తెలియని వారుండరు. మన్యం ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసి, వారి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరు డైన అల్లూరి, అక్కడి ప్రజలకు దైవ సమానుడై, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడుగా, మన్యం వీరుడుగా, అగ్గి పిడుగుగా ప్రసిద్ది గాంచిన పోరాట యోధుడు సీతారామరాజు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. ఆయన ఒక మహోజ్వల శక్తి. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరా స్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరు లతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకు న్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశాడు. సీతారామరాజు జన్మదినం 1897 జూలై 4.. హేవళంబి నామ సంవత్సరం, ఆషాఢ మాసం, శు ద్ధ పంచమి - 23 ఘడియల 30 విఘడియలు. (సాయంకాల 4 గంటలకు) మఖా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు ,అయినా విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన (మాతామహుడు) మందలపాటి శ్రీరామరాజు ఇంట రాజు జన్మించాడు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు.

1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. రాజు కుటుంబం 1918 వరకు తునిలోనే ఉంది. ఆ కాలంలోనే చుట్టుపక్కలగల కొండలు, అడవులలో తిరుగుతూ, గిరిజనుల జీవన విధానాన్ని గమనిస్తూ ఉండేవాడు. ధారకొండ, కృష్ణదేవీ పేట మొదలైన ప్రాంతాలు ఈ సమయంలో చూసాడు. వత్స వాయి నీలాద్రిరాజు వద్ద జ్యోతి ష్యం, వాస్తు శాస్త్రం, హఠ యోగం, కవిత్వం నేర్చుకున్నాడు. సూరి అబ్బయ్యశాస్త్రి వద్ద సంస్కృతం, ఆయుర్వేదం నేర్చుకున్నాడు.మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పాడు.చిన్నప్పటినుండి సీతారామరాజులో దైవ భక్తి, నాయకత్వ లక్షణాలు, దాన గుణం అధికంగా ఉండేవి. నిత్యం దైవ పూజ చేసేవాడు. తుని సమీపంలో పెదతల్లి ఉన్న గోపాల పట్టణంలో సీతమ్మ కొండపై రామలింగేశ్వరాలయంలో కొంత కాలం తపస్సు చేశాడు.


1916 ఏప్రిల్ 26 న ఉత్తర భారతదేశ యాత్రకు బయలు దేరాడు. బెంగాలులో సురేంద్రనాథ బెనర్జీ వద్ద అతిథిగా కొన్నాళ్ళు ఉన్నాడు. తరువాత లక్నోలో జరిగిన కాంగ్రెసు మహాసభకు హాజరయ్యాడు. కాశీలో కొంతకాలం ఉండి సంస్కృత భాషను అధ్యయనం చేశాడు. ఈ యాత్రలో ఇంకా బరోడా, ఉజ్జయిని, అమృత్ సర్, హరిద్వార్, బదరీనాథ్, బ్రహ్మకపాలం మొదలైన ప్రదేశాలు చూసాడు. బ్రహ్మ కపాలంలో సన్యాసదీక్ష స్వీకరించి, యోగిగా తిరిగి వచ్చాడు. ఈ యాత్రలో అనేక భాషలు, విద్యలు కూడా అభ్యసించాడు. గృహవైద్య గ్రంథము, అశ్వ శాస్త్రము, గజ శాస్త్రము, మంత్ర పుష్పమాల, రసాయన ప్రక్రియలు వంటి విషయాల గ్రంథాలను స్వయంగా వ్రాసుకొని భద్రపరచు కొన్నాడు. అనేక యుద్ధ విద్యల్లోను, ఆయుర్వేద వైద్య విద్యలోను ప్రావీణ్యుడవటం చేత త్వరలోనే రాజు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. మన్యం ప్రజల కష్టాలను నివారించడానికి ప్రయత్నించేవాడు. ముహూర్తాలు పెట్టడం, రక్షరేకులు కట్టడం, మూలికా వైద్యం, చిట్కా వైద్యం, రామాయణ భారత భాగవత కథలు వినిపించడం చేసేవాడు. భక్తి చూపేవారు. 1918 ప్రాంతంలో కొంగసింగిలో ఒక మోదుగ చెట్టు క్రింద మండల దీక్ష నిర్వహించాడు. ఇతనికి అతీంద్రియ శక్తులున్నాయని ప్రజలు భావించేవారు. బ్రిటిష్ ప్రభుత్వం మన్యం ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేసింది.

ఆ రోజుల్లో ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు తెల్లదొరల చేతిలో అనేక దురాగతాలకు, దోపిడీలకు, అన్యాయాలకు గురయ్యేవారు. శ్రమదోపిడి, ఆస్తుల దోపిడి, స్త్రీల మానహరణం సర్వసాధారణంగా జరుగుతూ ఉండేవి. మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేది. పోడు వ్యవసాయం చేసుకుంటూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవించే వారిపై బ్రిటీషువారు ఘోరమైన దురాగతాలు చేసేవారు. రక్షిత అటవీప్రాంతం పేరుతో పోడు కొరకు చెట్లను కొట్టడాన్ని నిషేధించింది ప్రభుత్వం. గిరిజనులకు జీవనాధారం లేకుండా చేసింది. అటవీ ఉత్పత్తుల సేకరణలో కూడా అడ్డంకులు సృష్టించింది. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కో వడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటానికి సిద్ధ మైనాడు. చుట్టుపక్కల 30, 40 గ్రామాల ప్రజలకు రాజు నాయకుడయ్యాడు. గంటందొర, మల్లుదొర, మొట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండు పడాలు, సంకోజి ముక్కడు, వేగిరాజు సత్యనారాయణ రాజు (అగ్గిరాజు), గోకిరి ఎర్రేసు, బొంకుల మోదిగాడు వంటి సాహస వీరులు 150 మంది దాకా ఆయన అజమాయిషీలో తయార య్యారట. పోలీసు స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్ళడంతో విప్లవం ప్రారంభమైంది. 1922 ఆగస్టు 19న మహారుద్రాభిషేకం చేసి చింతపల్లి పోలీసు దోపిడీకి నిశ్చయించుకొన్నారు. ఆగష్టు 22న మన్యం విప్లవం ఆరంభమైంది. చింతపల్లి, కృష్ణదేవు పేట, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, తదితర పోలీస్ స్టేషన్ లను ముట్టడించి ఆయుధాలను తీసుకెళ్లారు. ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని రాజు ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు.

1924 మే 7న కొయ్యూరు గ్రామ సమీపంలో ఒక ఏటి వద్ద కూర్చొని, ఒక పశువుల కాపరి ద్వారా తనున్న చోటును పోలీసులకు కబురు పంపాడట. ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి రాజును బంధించారు. కొయ్యూరులో విడిది చేసి ఉన్న మేజర్ గుడాల్ వద్ద రాజును హాజరు పరిచారు. బందీగా ఉన్న అల్లూరి సీతారామ రాజును (ఒక చెట్టుకు కట్టివేసి) ఏ విచారణ లేకుండా గుడాల్ కాల్చి చంపాడు. తల్లికి కూడా రాజు మరణ వార్తను తెలియజేయలేదు. మే 8 న రాజు దేహాన్ని ఫొటో తీయించిన తరువాత దహనం చేసారు. అతని చితా భస్మాన్ని సమీపంలో ఉన్న వరాహ నదిలో కలిపారు. ఆ విధంగా కేవలం 27 ఏళ్ళ వయసులోనే అల్లూరి సీతారామరాజు అమరవీరు డయ్యాడు. రామరాజు చనిపోయే ముందు రూథర్ ఫర్డ్ తో సాగిన సంభాషణ ఆయన వ్యక్తిత్వానికి దర్పణం పడుతుంది...

నీలాంటి వీరుడు మా దేశంలో పుట్టి ఉంటే అని రూథర్‌ఫర్డ్ అన్న సందర్భంలో...."రూథర్‌ఫర్డ్.. పొరపాటున కూడా అలా ఊహించవద్దు. ఇది నా మాతృభూమి. ఇక్కడి మట్టి పవిత్రం, నీరు పవిత్రం, గాలి పవిత్రం. నదులు, కొండలు సమస్తం పవిత్రం. ఈ జన్మకే కాదు.. వేయి జన్మలకైనా ఈ పుణ్యభూమిలోనే పుడతాను. నా ప్రజల సముచ్ఛ రణకే పాటుపడతాను". స్వరాజ్యం ఒకరిస్తే పుచ్చుకునే బిచ్చం కాదు. పోరాడి గెలుచుకునే హక్కు. రక్తమాంసాలు దారబోసి రక్షించుకోవాల్సిన వరం. నేను కోరేది సంపన్నులు, మేధావులు అనుభవించే స్వరాజ్యం కాదు. అట్టడుగున ఉన్న మనిషి కూడా స్వేచ్ఛా వాయువులు పీల్చే స్వరాజ్యం. ఎక్కడ భయానికి చావులేదో, ఎక్కడ ప్రతి మనిషి తల ఎత్తుకొని తిరగగలడో, ఎక్కడ ఒకరి కష్టాన్ని మరొకరు కొల్లగొట్టరో, ఏది ద్వేష అసూయలకు అతీతమైన సంఘమో అలాంటి సంఘాన్ని రామరాజ్యాన్ని నేను కోరు తున్నాను. నీ దుష్ట రాజ్యం నా జాతిని సర్వనాశనం చేసింది. ఆ కన్నీటి ప్రవాహాల్లో కరిగిన ఈ గుండె కరడుకట్టింది. మీ పాలనపై పగబట్టింది. రేగిన ఈ అగ్ని జ్వాల చల్లారదు. మీ అధికారం అంతమ య్యేంతవరకు, ఆఖరి తలప్రాణి ఈ గడ్డ వదలి పారిపోయేంత వరకు ఈ నిప్పుటేరులే, ఈ రక్త వర్షాలే, ఈ జీవన మరణ పోరాటమే..ఒక్క సీతారామరాజు చనిపోతే లక్షలాది సీతారామరాజులు ఉద్భవిస్తారు. ఒక్కొక్కడు ఒక్కొక్క విప్లవ వీరుడై విజృంభించి బ్రిటిష్ సామ్రాజ్యపు పునాదులు పెళ్లగిస్తారు. సీతారామరాజు ఒక వ్యక్తి కాదు.. సమూహశక్తి, సంగ్రామ భేరి, స్వాతంత్ర్య నినాదం.

# మనసు కవి ఆత్రేయ



1921 మే 7 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట మండలంలో గల మంగళంపాడు గ్రామంలో ఆత్రేయ జన్మించారు. తండ్రి కృష్ణమాచార్యులు. తల్లి సీతమ్మ. చిన్నప్పటినుండి నాటకంలోని పద్యాలను రాగ యుక్తంగా చదివేవారు. సమాజంలో మధ్య తరగతి కుటుంబ సమస్యలను తీసుకుని మనోహరమైన నాటకాలుగా మలిచారు. 'ప్రవర్తన', 'ఎన్.జి.వో' నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డులను గెలుచు కున్నాయి. విశేషంగా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే 'కప్పలు' బాగా ప్రాచుర్యం పొందిన నాటకం. రాయలసీమ క్షామ పరిస్థితులను వివరించే 'మాయ' నాటకం, స్వాతంత్ర్యా నంతరం దేశంలో చెలరేగిన హిందూ ముస్లిం హింసాకండను 'ఈనాడు' అనే మూడంకాల నాటకం, విశ్వశాంతిని కాంక్షించే 'విశ్వశాంతి' నాటకాన్ని రచించారు. విశ్వశాంతి నాటకానికి కూడా రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 'సామ్రాట్ అశోక', 'గౌతమ బుద్ధ', 'భయం' నాటకాలు కూడా వ్రాసారు. ఆత్రేయ పలు చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. ఆయన పాటలలో ఎక్కువగా మనసుకు సంబంధించిన ప్రస్తావన ఉండటం వలన అతను మనసు కవి, మన సుకవి అయ్యారు. దీక్ష (1950) చిత్రానికి తొలిసారి గీత రచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలిసారి కథా రచన చేసారు. వాగ్దానం (1961) చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా చేసాడు. చిన్ని చిన్ని పదాలతో స్పష్టమైన భావాన్ని పలికించడంలో ఆత్రేయ ఘనాపాఠి. తెలుగు పాటను ఆస్వాదించే అందరి మనసులను దోచుకున్న ఈ మనసు కవి 1989, సెప్టెంబర్ 13 న ఈ లోకాన్ని వదిలి పోయారు. ఆత్రేయ తాత్విక ధోరణితో రాసిన సంభాషణలు జీవిత తత్వాన్ని గుట్టు విప్పుతాయి. జీవితాన్ని కాచి వడబోసిన నగ్నసత్యాలు. ప్రతి వ్యక్తి జీవితానికి మార్గ దర్శకాలు. "వెలుగు నీడలు" చిత్రంలో ఇటువంటి ఓ అద్భుత సంభాషణ తనదైన శైలిలో రాసి ఓ సన్నివేశానికి ఆత్రేయ జీవం పోసారు. సెంటిమెంటల్ అనే పదానికి భావగర్భితమైన, కరుణ రసముగల, శృంగార భావములుగల అర్థాలు న్నాయి. సినిమా పరిభాషలో సెంటిమెంటల్ డైలాగ్స్ అంటే పరస్పర ప్రేమాను రాగాలను, ఆత్మీయానుబంధాలతో, కరుణ రస భరితంగా ఒకరికొకరు సంభాషించు కోవడం. సెంటిమెంటల్ డైలాగ్స్ రాయడంలో ఆత్రేయది అందెవేసిన చెయ్యి. ఆత్రేయకు లేడీస్ సెంటిమెంట్లు లేక పోయినా లేడీస్ సెంటిమెంట్ డైలాగ్స్ బాగా రాస్తారని చెప్పుకుంటారు. ఆత్రేయ గొప్ప వేదాంతి. ప్రతి విషయాన్ని వాస్తవిక దృష్టితో ఆలోచించి సంభాషణలను సమకూర్చాడు. "వేదాంతం, వైరాగ్యం ఒంట పడితే చాలా ప్రమాదం. వాటి జోలికిపోకుండా ఉంటే చాలా మంచిది. అవి మనిషిలోని కార్య దీక్షను, గట్టి విశ్వాసాలను దెబ్బతీస్తాయి" అని ఆత్రేయ అనే వారు. శృంగార రసం శృతి మించితే అశ్లీలం అవుతుంది. ఇటువంటి కొన్ని సన్నివేశాలకు రచయిత పచ్చిగా రాయక తప్పదు. నేను రాయను అని మడికట్టుకు కూర్చుంటే సినీ రచయితగా చిత్ర పరిశ్రమలో ఏ రచయితా నిలబడ లేడు. ఈ కారణమే ఆత్రేయను బూత్రేయ అని కూడా పేరు మూట గట్టుకునేలా చేసింది.

'దీక్ష' (1950) చిత్రానికి తొలిసారి అతను పాటలు రాశారు. "పోరా బాబు పో.." అంటూ సాగే పాట ప్రేక్షకులను, సినీ మేకర్స్‌ని బాగా ఆకట్టు కోవడం ఆత్రేయ పాటల్లోని మాధుర్యం ఏంటో సినిమా పరిశ్రమకు తెలిసింది. అదే ఏడాదిలో విడుదలైన 'సంసారం' చిత్రానికి తొలిసారి కథా రచన కూడా చేశారు. దీంతో దర్శక, నిర్మాతలంతా ఆత్రేయతో పాటలు రాయించేం దుకు క్యూ కట్టారు. 'అర్ధాంగి' చిత్రంలో 'రాక రాక వచ్చావు చందమామా..', 'తోడి కోడళ్ళు' చిత్రంలో 'కారులో షికారుకెళ్లి...', 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం'లో 'శేషశైలవాసా శ్రీ వెంకటేషా...', 'మంచి మనసులు'ల్లో 'శిలలపై శిల్పాలు చెక్కినారు...', 'మూగ మనసులు' చిత్రంలో 'ముద్ద బంతి పువ్వులో...' 'డాక్టర్ చక్రవర్తి'లో 'నీవులేక వీణ ...', 'అంతస్తులు'లో 'తెల్ల చీర కట్టుకున్నది ఎవరి కోసము...', 'ప్రేమ్‌నగర్'లో 'నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది. నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది. నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది...', 'మరోచరిత్ర'లో 'ఏ తీగ పువ్వునో ఏ కొమ్మ తేటినో...', 'ఇంద్ర ధనస్సు'లో 'నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి...', 'అంతులేని కథ'లో 'కళ్ళల్లో ఉన్నదేదో కన్నులకు తెలుసు...', 'మరో చరిత్ర'లో 'విధి చేయు వింతలన్నీ...', 'ఇది కథ కాదు'లో 'సరిగమలు గలగలలు...',' స్వాతిముత్యం'లో 'చిన్నారి పొన్నారి కిట్టయ్య...' తోపాటు 'తేనే మనసులు', 'ప్రైవేట్ మాస్టర్', 'బ్రహ్మచారి', 'మట్టిలో మాణిక్యం', 'బడి పంతులు', 'పాపం పసివాడు', 'భక్త తుకారం', 'బాబు', 'జ్యోతి', 'అందమైన అనుబంధం', 'గుప్పెడు మనసు', 'ఆకలి రాజ్యం', 'అభిలాష', 'కోకిలమ్మ', 'అభినందన', 'ప్రేమ' వంటి చిత్రాల్లో 400లకుపైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పాటలన్ని భావోద్వేగాల సమాహారంగా ఉండటంతో ఆత్రేయను 'మనసు కవి'గా ప్రేక్షకులు, అభిమానులు అభివర్ణించారు. ఎంతటి బరువైన భావాలనైనా అర్థవంతమైన తేలికైన పదాలతో పలికించడంతో ఆత్రేయ దిట్ట. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. పాటల్లో తన అనుభవాలను పొదిగి, గుండె బరువును దించుకునే వారని ఆయన సన్నిహితులు పలు సందర్భాల్లో చెప్పారు. రాయక నిర్మాతలనూ రాసి ప్రేక్షకులనూ ఏడిపిస్తాడని ఆయన పై ఓ ఛలోక్తి. కానీ ఆత్రేయ... రాస్తూ నేనెంత ఏడుస్థానో ఎందరికి తెలుసు అనేవారు. తెలుగు సినిమా పాటలను మామూలు వాడుక మాటల తోనే రాయగలిగిన ప్రతిభా శాలి ఆత్రేయ. ఉదాహరణకు, తేనె మనసులు సినిమాలో ఈ రెండు పాటలు "ఏవమ్మా నిన్నేనమ్మా ఏలా ఉన్నావు," "నీ ఎదుట నేను వారెదుట నీవు, మా ఎదుట ఓ మామా ఎప్పుడుంటావు." అలాగే ప్రేమనగర్ సినిమాలో "నేను పుట్టాను ఈలోకం మెచ్చింది,, నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది, నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది." పాట,, "తేట తేట తెలుగులా తెల్లవారి వెలుగులా" పాట. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చిట్టా అనంతమే అవుతుంది. మరోచరిత్ర సినిమాకి రాసిన పాటలు ఏ తీగ పువ్వునో...ఏ కొమ్మ తేటినో... పదహారేల్లకు...నీలో నాలోబ, లే బలే మగాడివోయ్ ...నీ అన నీ దానినోయ్...అనే పాటలు ఇప్పటికి శ్రోతలని అలరిస్తూనే ఉన్నాయి. కృష్ణ, శారదలు నటించిన "ఇంద్ర ధనుస్సు" సినిమాలోని పాట "నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి" అనే పాట ఆత్రేయకు అత్యంత ఇష్టమైన పాటగా చెబుతారు. అతన్టు ఒకసారి ఏదో సందర్భంలో ఈ పాట నా జీవితానికి సంబంధించిన పాట అని చెప్పారు. మనసును గూర్చి ఆత్రేయ రాసినన్ని పాటలు వేరొకరు రాసి ఉండలేదు. అందుకనే ఆయనను మనసు కవి అనేవారు. ఆత్రేయ పాటల రచయిత మాత్రమే కాకుండా, అనేక సినిమాలకు మాటల రచయితగా కూడా ఉన్నారు. ముఖ్యంగా ప్రేమనగర్ సినిమా విజయంలో ఆత్రేయ రాసిన పాటలు, మాటలు ముఖ్యభూమిక వహించిందంటే అతిశయోక్తి కాదు.

http://vaasthavanestham.com
# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



## స్థానిక వార్తలు

## నిజామాబాద్‌లో వేడిపుట్టిస్తున్న రాజకీయాలు

**నిజామాబాద్ :** నిజామాబాద్‌లో ఓ వైపు భానుడి ప్రతాపానికి ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అవుతుంటే, మరోవైపు పార్లమెంట్ పరిధిలో రాజకీయం మరింతగా వేడెక్కుతోంది.. పార్టీల అభ్యర్థులు ఒకరిపై ఒకరు మాటాల తూటాలు పేలుస్తూ వేడి సెగలు పుట్టిస్తున్నారు. ప్రచారంలో స్పీడు పెంచిన నేతలు అదే స్థాయిలో విమర్శలు చేసుకుంటున్నారు. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సైతం ఈ రెండు పార్టీలను టార్గెట్ చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి జై కొడతారో తెలియదు కానీ, నేతలు మాత్రం నువ్వా ? నేనా అన్నట్లు తమ మాటలతో తలపడుతూ కాకరేపుతున్నారు.లోక్‌సభ ఎన్నికలకు కౌంట్ డౌన్ నడుస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్‌లో త్రిముఖ పోరు నెలకొంది. ప్రధాన పార్టీ అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో పాల్గొంటూ, ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఒకే రీతిలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు పార్టీల అభ్యర్థులు ఒకే మండలంలో ఒకే రోజు ప్రచారాలు చేపడుతున్నారు. కాంగ్రెస్ వెళ్ళిన చోటుకు వెంటనే బీజేపి అభ్యర్థి వెళ్ళటం, ఆవెంటనే అదే గ్రామానికి బీఆర్ఎస్ అభ్యర్థి వెళ్ళి మాటల తూటాలు పేలుస్తున్నారు. ఇటీవల ఈ ముగ్గురు అభ్యర్దులు కూడా నిజామాబాద్ రూరల్‌లోని ఇందల్వాయి , డిచ్‌పల్లి మండలాలలో ప్రచారాలు నిర్వహించారు. అటు జగిత్యాల కోరుట్ల మెట్‌పల్లిలో కూడా మూడు పార్టీల అభ్యర్దులు వరస పెట్టి పబ్లిక్ మీటింగ్‌లు నిర్వహించారు.ఆర్మూర్ నియోజకవర్గంలో మొదట బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ప్రచారం చేపట్టగా వెంటనే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్దులు అక్కడికి చేరుకుని పోటా పోటీగా ప్రచారం చేపట్టారు. పలు కుల సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. దీంతో రాజకీయం మరింత వేడెక్కింది. భానుడి ప్రతాపానికి ఉమ్మడి నిజామాద్ జిల్లాలో








44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా నేతలు మాత్రం వెనక్కి తగ్గకుండా ప్రచారాలు చేస్తూ మరింత వేడి పుట్టిస్తున్నారు.ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తనదైన శైలిలో ప్రత్యర్దులపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా విరుచుకుపడుతున్నారు. 75 ఏళ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రజలకు ఏం చేశారని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలపై రోజు నిలదీస్తూ వస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఒక వర్గానికే మేలు జరుగు తుందని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అటు కాంగ్రెస్ అభ్యర్థి అదే స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు.ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి ప్రచారం నిర్వహిస్తూనే బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు కేంద్రం తెలంగాణాకు ఇచ్చింది గాడిద గుడ్డు అనే అంశాన్ని ప్రదాన ఎన్నికల అస్త్రంగా ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని రద్దు చేస్తారంటూ విమర్శిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కూడా ఈ రెండు పార్టీలపై విరుచుకుపడుతున్నారు. బాండ్ పేపర్ రాసి ఇచ్చి రైతులను మోసం చేసిన అర్వింద్ కు పసుపు బోర్డు ఎక్కడా అని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలపై నిలదీస్తున్నారు. జిల్లాలో కరెంట్ కోతలు, సాగునీటి సమస్యలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇలా ఒకరిపై ఒకరు మాటల యుద్ధం చేస్తూ ప్రచారం నిర్వహిస్తు భానుడి ప్రతాపానికి తోడు రాజకీయ వేడి పుట్టిస్తున్నారు.

## వంజరి సంఘం మండల కార్యవర్గం ఎన్నిక



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** వంజరి సంఘం మండల కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వంజరి సంఘం మండల అధ్యక్షునిగా జల్దా గ్రామానికి చెందిన నందా కిషోర్ గిత్తి, మండల ఉపాధ్యాక్షులుగా ముండే గణేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వంజరి సంఘం బలోపితం కోసం కృషి చేస్తామన్నారు. వంజరి కులస్తుల సమస్యల పరిష్కరించడమే తమ ధ్యేయం అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు




వాస్తవ నేస్తం,ఏర్గట్ల: మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అంబటి రాజేశ్వర్, మహమ్మద్ రషీద్ లు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సునీల్ రెడ్డి కాంగ్రెస్ కండువాని కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు,అనిల్, శ్రీను,చిన్నారెడ్డి, జబ్బర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ బాటలో కాంగ్రెస్

**హైదరాబాద్ :** ఉప ఎన్నికలు వచ్చినచోట వరాలు ప్రకటించడం.. ప్రభుత్వ పథకాలు ప్రారంభించడం.. మిగతా నియోజకవర్గాలకు కత్తెర వేసి నిధులు మళ్లించడం.. పదేళ్ల పరిపాలన కాలంలో భారత రాష్ట్ర సమితి ఇటువంటి వ్యవహారాలను దర్జాగా కొనసాగించింది. ప్రతిపక్షాలు విమర్శించినప్పటికీ లెక్క చేయలేదు. పైగా ప్రతిపక్షంలో బలంగా ఉన్న నాయకులను కొనేసింది. వారికి ఏదో ఒక పదవిని పడేసింది. ఇలాంటి వ్యవహార శైలి నచ్చక గత అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితిని ప్రజలు ఓడించారు. మూడోసారి అధికారాన్ని దక్కించుకుంటామని భావించిన కేసీఆర్ ను ప్రతిపక్షానికి పరిమితం చేశారు. అప్పట్లో భారత రాష్ట్ర సమితి కొనసాగించిన ఈ ధోరణి ని కాంగ్రెస్ విమర్శించింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్.. గత భారత రాష్ట్ర సమితి చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాల్సింది పోయి.. అదే విధమైన రాజకీయాలను అవలంబిస్తున్నది.లాస్య నందిత కన్నుమూయడంతో కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నిక వచ్చింది. ఉప ఎన్నికల్లో దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న పెద్ద కుమార్తె భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తోంది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థిని పోటీలో నిలిపింది.. ఈ క్రమంలో ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని భావిస్తోంది. కంటోన్మెంట్ నియోజకవర్గంపై వరాల జల్లు కురిపిస్తోంది. ఈ నియోజకవర్గ ప్రజలకు 6000 ఇందిరమ్మ ఇళ్ళను తొలి విడతలో మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇలాంటి వరాల జల్లు పై సొంత పార్టీ నాయకులు కూడా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా అన్ని నియోజకవర్గాలకు 3,500 ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ, కంటోన్మెంట్ కు 2,500 ఇళ్లు అదనంగా ఇస్తామని ప్రకటించింది. దీనిపై భారత రాష్ట్ర సమితి నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. గతంలో ఉప ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ మాట్లాడిన మాటలకు.. ఇప్పుడు చేస్తున్న చేతలకు పొంతనలేదని అంటున్నారు. ప్రజలకు వరాల ఆశ చూపించి, తమకు ఓటు వేసేలా పన్నాగాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్ర సమితి పై నిప్పులు చెరిగింది. ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాలపై వరాల జల్లు కురిపించడాన్ని తప్పు పట్టింది. ఇతర నియోజకవర్గాలకు కేటాయించే నిధుల్లో కోత విధిస్తూ.. ఉప ఎన్నికలు జరిగే సెగ్మెంట్లకు నిధుల వరద పారించడాన్ని విమర్శించింది.. కొత్త పథకాలకు రూపకల్పన చేయడాన్ని ఆరోపించింది..కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాష్ట్ర సమితి చేసిన తప్పునే, కాంగ్రెస్ పార్టీ చేస్తోంది.. ఇతర నియోజకవర్గాలకు తగ్గించి, కంటోన్మెంట్ కు అదనంగా 2,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి, తన ఓటు బ్యాంకు రాజకీయాన్ని ప్రదర్శిస్తోంది. మరి ఇలాంటి రాజకీయాలను రేవంత్ రెడ్డి ఎలా సమర్థిస్తారో చూడాల్సి ఉంది.

## మెదక్ జిల్లాలో చిరుత సంచారం

**మెదక్ :** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు గుర్తించామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నాగరాణి తెలిపారు. ఇబ్రహీంపూర్ అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్స్ లో గురువారం రాత్రి ఫారెస్ట్ నర్సరీలో చిరుత పులి సంచరిస్తున్నట్లు రికార్డు అయ్యిందని ప్రకటించారు.చిరుత సంచారం వెలుగులోకి రావటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. భయాందోళనకు గురి కావొద్దన్నారు. ఇబ్రహీంపూర్ అడవిలో నుంచి ఆకు తీసుకురావటంతో పాటు వేరే అవసరాలున్నా ఎవ్వరూ వెళ్లొద్దని హెచ్చరించారు.చిరుత పులి సంచరిస్తున్న కారణంగా ఇబ్రహీంపూర్ పరిధిలోని బోనాల గోవిందా పూర్, కిష్టాపూర్, పులిమామిడి, చిట్టోజ్ పల్లి, రుక్మాపూర్, రాంపూర్, కన్యారం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అడవిలోకి ఎవరూ వెళ్లొద్దన్నారు.నర్సరీలోకి వచ్చిన చిరుత నీరు తాగి అక్కడే కొద్దిసేపు సేద తీరినట్టు అధికారులు గుర్తించారు. అక్కడ ఏర్పాటు చేసిన కెమెరా ట్రాప్స్ లో?. ఒక చుక్కల జింక కూడా వచ్చినట్లు రికార్డు అయింది. నీరు తాగి వెళ్లినట్లు గుర్తించారు.చిరుత పులి( దాడిలో ఆవు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం మాణిక్ నాయక్ తండా శివారులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం? మాణిక్ నాయక్ తండాకు చెందిన కిషన్ రోజులాగానే తన పశు వులను మంగళవారం సాయంత్రం తర్వాత బావి దగ్గర కట్టేసి ఇంటికి వచ్చాడు. బుధవారం ఉదయం వెళ్లి చూసేసరికి ఆవు రక్తపు గాయాలతో మృతి చెంది ఉంది. కాగా మరో రెండు పశువులు కూడా గాయాపడ్డాయి. చిరుత దాడిలోనే ఆవు మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించారు.గత కొన్నేళ్లుగా తండా పరిసర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తూ పశువులను బలి తీసుకున్న సంఘటనలు ఉన్నాయని తండావాసులు భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు. గతేడాది ఇదే మాణిక్ నాయక్ తండా శివారులోనే చిరుత దాడిలో ఓఆవు మృతిచెందిందని తెలిపారు.

## ఏడు మండలాలా... ఐదు గ్రామాలా

**ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోల ఐదు గ్రామాల ప్రస్తావన తీసుకు వచ్చింది. ఏపీలోని ఐదు గ్రామాలను తెలంగాణలో కలుపుతామని ప్రకటించింది. దీంతో కొత్త వివాదం ప్రారంభమయింది. ఇది ఓ రకంగా గట్టు తగాదా లాంటిదే. ఏపీలో ఐదు గ్రామాలు తెలంగాణలో కలుపుకోవాలంటే? ఏపీతో మాట్లాడి.. సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలి. మేనిఫెస్టోల్లో పెట్టి రాజకీయం చేస్తే మరింత క్లిష్టం అవుతుంది. పోలవరం ముంపు మండలాలు అయిన ఏడు మండలాల్ని రాష్ట్ర విజజన తర్వాత ఏపీలో కలిపారు. అయితే భద్రాచలం పట్టణాన్ని మాత్రం మినహాయించారు. అదే విషయాన్ని చెప్పి చట్టం చేశారు. భద్రాచలం పట్టణం తప్ప.. మిగిలిన మండలం అంతా ఏపీనే. ఇక్కడే అసలు సమస్య వచ్చింది. భద్రచలానికి అతి సమీపంలో ఉన్న ఐదు గ్రామాలు ఏపీ పరిధిలో కలిసిపోయాయి. కానీ అవి ఏపీకి చాలా దూరంగా ఉన్నాయి. గోదావరి ముంపు రాకుండా కరకట్ట ఆ గ్రామాల్లోనే కట్టాలి. ఇది కట్టడానికి తెలంగాణ సర్కార్ కు అవి ఏపీ గ్రామాలు కావడం సమస్యగా మారింది. అందుకే ఆ గ్రామాలు తమకు ఇవ్వాలని అడుగుతున్నారు. నిజానికి కరకట్ట నిర్మాణమే సమస్య అయితే? తాము కూడా సహకరిస్తామని ఏపీ ప్రభుత్వం ఎప్పుడో చెప్పింది. కానీ వరదలొచ్చే వరకూ నాటి బీఆర్ఎస్ సర్కార్ పట్టించకోలేదు. పైగా ఏడు మండలాలు గుంజుకున్నారంటూ రాజకీయం చేసి సరి పెట్టుకున్నారు. ఇప్పుడు ఏడు మండలాలు కాకుండా ఐదు గ్రామాలతో కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. ఆ ఐదు గ్రామాల ప్రజల గురించి జగన్ సర్కార్ పట్టించుకోకపోవడంతో అక్కడి ప్రజల్లోనూ తమ గ్రామాలను తెలంగాణలో కలపాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఈ సమస్యను రాజకీయం చేసుకుని సెంటిమెంట్ పెంచేందుకు కాంగ్రెస్ బయలుదేరింది.




## వరంగల్‌లో హామీల అమలు ఎప్పటికి మోక్షం

**వరంగల్ :** నేతల హామీలు నీటి మూటలు అవుతున్నాయి. ఏండ్ల తరబడి ప్రతి ఎన్నికల్లో ఇచ్చిన హామీలే ఇస్తూ ఓట్లు రాబట్టుకున్నారు. నేతలకు పదవులు వస్తున్నాయి కానీ. ప్రజలకిచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. పార్లమెంటు ఎన్నికల వేళ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు గత ఎన్నికల హామీలే ఇప్పుడు ఇస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన వరంగల్ పార్లమెంట్ లో పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులది ఒకటే మాట... ఒకే హామీలు. నేతలు అమలుకు నోచుకోని హామీలు ఇస్తున్నారా... లేక హామీల అమలలో నేతల చిత్తశు ద్ధిని చాటుకోవడం లేదా అనుమానాలు లేకపోలేదు ప్రజలకు. అయితే పోటీలో ఉన్న అందరి నేతల ఒకటే కావడం ఎవరికో ఒకరికి ఓటు వేయక తప్పదు. పది సంవత్సరాలుగా నేతల హామీల వివరాల్లోకి వెళ్తే... వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని ప్రతి ఎన్నికల సమయంలో ఇస్తున్నారు. దశాబ్ద కాలానికి పైగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి వరంగల్ ప్రజలు నోచుకోవడం లేదు. వరంగల్ కార్పొరేషన్ గా ఉన్న నాటి నుండి ప్రతిపాదన మొదలైతే గ్రేటర్ వరంగల్ అయినా అమలు కావడంలేదు. అమలుకు అవకాశం ఉన్న నేతల చిత్తశుద్ధి, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పెండింగ్ పడుతూ వస్తోంది. మాస్టర్ ప్లాన్, డిపిఆర్ చేసిన అమలు కావడం లేదు. అమృత్, హృదయ్ పథకాల్లో చోటు దక్కిన ఫలితం లేకుండా పోతుంది.ఇక మరో హామీ వరంగల్ ఎయిర్ పోర్ట్. దశాబ్దాల కాలంగా నగరవాసుల ఎయిర్ పోర్ట్ కల నెరవేరడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరంగల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభానికి హామీల మీద హామీలు ఇచ్చిన ఎన్నికల్లో అజెండాగా మారిన ప్రారంభానికి అడుగు ముందు పడడం లేదు. వందకు వంద శాతం ప్రారంభించడానికి అవకాశం ఉన్న ప్రభుత్వాలు, స్థానిక ప్రజాప్రతినిధులు అటువైపు ప్రయ త్నాలు చేయడం లేదు. సర్వేలు పేరుతో కాలయాపన చేస్తూ వెళ్తున్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఎయిర్ పోర్ట్ అంశాన్ని తీసుకువచ్చి ప్రజలతో ఓట్లు




వేయించుకోవడం జరుగుతుంది. వరంగల్ నగరంలో ఉపాధికి నిలయంగా ఉన్న అజాంజాహి మిల్లు మూతపడడంతో దాని స్థానంలో మరో టెక్స్టైల్ పార్క్ ప్రారంభించాలని ప్రభుత్వాలు యోచించాయి. ప్రభుత్వాలు అనుకున్న దశాబ్దాల కాలానికి టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుకు బీజం పడ్డ టెక్స్టైల్ పార్క్ లో కంపెనీల రావడానికి ఆసక్తి చూపడం లేదు. మౌలిక సదుపాయాల కల్పన లేకపోవడంతో ఆయా కంపెనీలు ముందుకు రావడం లేదు. ఈ ఎన్నికల సందర్భంగా కూడా పోటీలో ఉన్న నేతలు టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి పాటుపడతామని చెబుతున్నారు. కానీ ఎన్నికల ముందు చెప్పిన ఏళ్లు గడిచిన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాత్రం టెక్స్‌టైల్ పార్క్ నోచుకోవడం లేదు. పారిశ్రామిక మారిడా ఇది కూడా నేతల హామీ హైదరాబాద్ టు భూపాల్ పల్లి పారిశ్రామిక కారిడార్ గా తీర్చిదిద్దుమని నేతల హామీలు కురిపించారు. కానీ పారిశ్రామిక కారిడార్ కు ఒక్క అడుగు కాదు కదా ఆ వైపు కూడా చూడడం లేదు. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం తిరిగి మళ్లీ ఎన్నికలు వచ్చిన సమయంలోనే హైదరాబాద్ టు భూపాల్ పల్లి కారిడార్ గుర్తుకొస్తుంది. దీంతోపాటు కాజీపేట టు భూపాల్ పల్లి రైల్వే లైన్ మరో హామీ. ఈ హామీకి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్తారే తప్ప. రైల్వే లైన్ ఏర్పాటు కాలేదు. ఇలా హామీలన్నీ ప్రతి ఎన్నికల సమ యంలో దశాబ్ద కాలానికి పైగా ఇస్తూ వస్తున్నారు. ఎన్నికలు వస్తున్నాయి.. పోతున్నాయి కానీ వరంగల్ జిల్లాకు ఇచ్చిన నేతల హామీలు మాత్రం నెరవేరడం లేదు. మరి ప్రభు త్వాల వైఫల్యమా? లేక హామీలు ఇచ్చి గెలిచిన ప్రజా ప్రతినిధుల కొరవలేకన అనేది ఓటర్లకు అర్థం కావడం లేదు. ప్రతి లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇదే తంతు కొనసాగుతోంది.

## శరీరాన్ని సైతం చెల్లబరిచే ఆకులు!



వేసవికాలం వచ్చిందంటే చాలు చాలా మంది ఉక్కపోతతో భయపడుతూ ఉంటారు.. ముఖ్యంగా శరీరం అంతా చాలా వేడిగా మారిపోతూ ఉంటుంది. దీంతో అనేక రకాల సమస్యలను కూడా మనం ఎదుర్కోవలసి ఉంటుంది.ఒకవేళ ఏ ఇంట్లోనైనా సరే చిన్నపిల్లలు ఉంటే మరింత జాగ్రత్తగా ఉండాలి.. ముఖ్యంగా వేసవికాలం అంటే చెమట , చమటకాయలతో ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.. ముఖ్యంగా సమ్మర్లో చల్లగా ఉండాలి అంటే ఎక్కువగా కూలింగ్ వాటర్ అసలు తాగకూడదు. దీనివల్ల శరీరం మరింత వేడెక్కుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. మనం ప్రతిరోజు ఉపయోగించేటువంటి వాటితోనే దురద చమటకాయలు వంటి వాటిని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కొత్తిమీర అనేది మనం ఎక్కువగా వంటలలో ఉపయోగిస్తూ ఉంటాము. ఇది ఈ వేసవికాలంలో చల్లదనంగా ఉండేలా చాలా ఉపయోగపడుతుంది. కొత్తిమీర జ్యూస్ లేకపోతే మజ్జిగలో వీటిని వేసుకొని తాగడం వల్ల కూడా మంచి ఫలితాలు ఉంటాయి.అలాగే మన చుట్టూ దొరికేటువంటి ఆకులలో పుదీనా కూడా ఒకటి.. పుదీనా చెట్నీ, పుదీనా రైస్ తినడం వల్ల కూడా ఈ వేసవికాలంలో మంచి లాభాలు ఉంటాయి. పుదీనా జ్యూస్ ను నీటిని తాగడం వల్ల శరీరం చాలా కూల్ గా మారుతుంది. మన పూర్వపు నుంచి ఎన్నో దశాబ్దాలుగా ఆయుర్వేదంలో ఉపయోగిస్తున్న వేపాకు చెట్టుకి చాలా ప్రాధాన్యత ఉంది.. వేప చెట్టులోని ప్రతిభాగం కూడా మనకు చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండేటువంటి యాంటీ బ్యాక్టీరియల్ ఇతరత్ర గుణాలు కూడా మన శరీరానికి చాలా ఉపయోగపడతాయి. శరీరం పైన ఉండేటువంటి చెడు బ్యాక్టీరియాను సైతం తొలగించడానికి ఈ వేపాకు చాలా ఉపయోగపడుతుంది.. వేపాకు నీటితో స్నానం చేయడం వల్ల శరీరం కూడా చాలా చల్లగా ఉంటుందట. ఇలా స్నానం చేయడం వల్ల కూడా అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు.. ముఖ్యంగా చెమటకాయలు దురద వంటివి దరి చేరవని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఉల్లిపాయలను తినకపోతే ఏం అవుతుందంటే..



వేసవి సీజన్ లో ఉల్లిపాయలు వాడటం చాలా మందికి ఇష్టం ఉండదు. కానీ ఉల్లిపాయ లేకపోతే కూర రుచిగా ఉండదు. ఇంతకీ ఉల్లిపాయను నెల పాటు తినకుండా ఉండవచ్చా?ఉంటే ఏం జరుగుతుంది అనే వివరాలు తెలుసుకుందాం. ఈ ఉల్లిపాయను భూమిలో పండిస్తారు. వీటిని ఫ్రిజ్ లో కానీ వేయించినా కానీ ఒక రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఇందులో క్వెర్సిటిన్ అనే రసాయనం శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ కాబట్టి మానవ ఆరోగ్యం మీద ప్రభావం పడుతుంది అంటారు.మనషులకు ఉపయోగపడే పోషకాలు ఉల్లిపాయల్లో ఎక్కువగా ఉంటాయట. దీనిని తీసుకోకపోతే చాలా లోపాలు ఎదుర్కోవాల్సి వస్తుందట. వీటి నుంచి వచ్చే విటమిన్ సి, బి6, ఫోలేట్ ఉల్లిపాయలను తినకపోతే శరీరానికి చేరవు. అంతేకాదు మెగ్నీషియం, పొటాషియం కూడా లభించవట. దీని వల్ల రోగనిరోధక శక్తి కూడా తక్కువ అవుతుంది. ఈ లక్షణాలు పెరిగే కొద్దీ రక్తం గడ్డకట్టడం, ఎర్రరక్తకణాలు ఏర్పడటం వంటి సమస్యలు వస్తాయట. ఉల్లిపాయ కచ్చితంగా శరీరానికి కచ్చితంగా కావాలి అని గుర్తు పెట్టుకోండి.ఉల్లిపాయను పూర్తిగా మానేస్తే మంచి ఆరోగ్యం లభించదు. అంతేకాదు అనేక ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. కూరగాయలతో పాటు ఉల్లిపాయలు తినడం కూడా సరైనట్టుగా తీసుకోవడం చాలా అవసరం అంటారు వైద్యులు. ఇక ఉల్లిపాయలు కోస్తున్నప్పుడు కళ్లల్లో నుంచిన నీరు వస్తుంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడతాయి అంటున్నారు నిపుణులు. ఉల్లిపాయల్లో విటమిన్ సి, ఫోలేట్స్, బి6 వంటివి పుష్కలం. ఇవి రోగనిరోధక వ్యవస్థ, జీవక్రియ, కణాల పెరుగుదలలో తోడ్పడుతాయి. ఇందులో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు వాపు, క్యాన్సర్ తో పోరాటం చేస్తాయి. ఇందులో ఫైబర్ కూడా ఉంటుంది. పీచు పదార్థాలు జీర్ణవ్యవస్థకు సహకరిస్తాయి. ఇక వీటిని తీసుకోకపోతే ఇందులో ఉండేవి శరీరానికి అందవు. కాబట్టి మీరు రోజు వారి డైట్ లో కచ్చితంగా ఉల్లిపాయలను ఉంచుకోవాల్సిందే.

# ఖాళీ కడుపుతో ఈ ఫుడ్ తింటున్నారా..



రోజు ఉదయాన్నే తీసుకునే అల్పాహారం ఆరోగ్యంగా ఉండాలని అందరికీ తెలుసు. ఎందుకంటే ఉదయాన్నే మన కడుపు ఖాళీగా ఉంటుంది. అలాంటి సమయంలో మనం ఏది తిన్నా అది నేరుగా మన జీర్ణ వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది.ఉదయపు భోజనం రోజు మొత్తంలో చేసే పనికి శక్తినివ్వడమే కాకుండా ఆరోగ్యంగా ఉండడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పోషకాహారం అధికంగా ఉండే, తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాన్ని తినడం మీ ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో కొన్ని ఆహారాలు తినడం వల్ల అసిడిటీకి కారణమవుతుంది. దీని కారణంగా మీరు రోజంతా ఇబ్బంది పడవచ్చు. ఉదయం నిద్రలేచిన తర్వాత ముందుగా నీటిని తాగి రోజును ప్రారంభించడం మంచిది. ఎందుకంటే ఇది శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. అలాగే మరికొన్ని ఆహారాలను దూరంగా పెట్టవలసి ఉంటుంది. మరి ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఏమి తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.


**టీ - కాఫీ సంస్కృతి:** భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా టీ, కాఫీ ప్రియులకు కొదవలేదు. ప్రజలు ఉదయం బద్ధకాన్ని వదిలించుకోవడానికి ఒక కప్పు స్ట్రాంగ్ టీ లేదా కాఫీతో తమ రోజును ప్రారంభించేందుకు ఇష్టపడతారు. అయితే, ఖాళీ కడుపుతో టీ, కాఫీ తాగడం వల్ల కడుపులో యాసిడ్ పరిమాణం పెరుగుతుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్కు కారణమవుతుంది. దీని కారణంగా గుండెల్లో మంట, పుల్లని త్రేనుపు, కడుపు నొప్పి వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు.

**రొట్టెలు, చక్కెర..:** ప్రజలు ఉదయం అల్పాహారంలో బ్రెడ్, పేస్ట్రీలు లేదా తీపి పదార్థాలు తినకూడదు. వాస్తవానికి, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, తీపి పదార్థాలను ఖాళీ కడుపుతో తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరగవచ్చు. దీని కారణంగా మీరు మధ్యాహ్న భోజనానికి ముందే నీరసంగా ఉండటం ప్రారంభిస్తారు. పగటిపూట శక్తినిచ్చే ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉండే అల్పాహారాన్ని తీసుకోవాలి.

**ఆయిల్ ఫుడ్..:** భారతీయుల ఇళ్లలో ఉదయం పూరీ భాజీ, బంగాళదుంపలు, కాలీఫ్లవర్ పరాటాలు, పకోడాలు ప్రజలకు ఇష్టమైన అల్పాహారం. కానీ కొవ్వు పదార్థాలను ఖాళీ కడుపుతో తినడం అస్సలు మంచిదికాదు. దీని వల్ల వికారం, కడుపులో గ్యాస్ మొదలైన సమస్యలు ఏర్పడవచ్చు. బదులుగా, మీరు అల్పాహారం కోసం గంజి, ఓట్మీల్, గుడ్లు వంటి వాటిని ఎంచుకోవాలి.

మసాలా దినుసులతో స్పైసి ఫుడ్స్..: చాలామంది స్పైసీ వంటకాలను ఇష్టపడతారు. కానీ ఖాళీ కడుపుతో స్పైసీ ఫుడ్ తినడం మీ జీర్ణవ్యవస్థకు హానికరం. కారంగా ఉండే ఆహారాన్ని ఇష్టపడే వారిలో మీరు కూడా ఒకరైతే, ఉదయం ఖాళీ కడుపుతో తినకుండా ఉండండి. దీనికి బదులుగా తేలికపాటి మసాలాలు, తక్కువ నూనెతో చేసిన ఆహారాన్ని తినండి.

# టీలో ఉప్పు కలుపుకొని తాగడం లాభమా?



చాలామంది ఉదయం లేవగానే కచ్చితంగా కాఫీ, టీ వంటివి తాగుతూ ఉంటారు.. ఎవరైనా చుట్టాలు వచ్చినా సరే కచ్చితంగా టీ ఆఫర్ అనేది చేస్తూ ఉంటారు.. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా తాగేటువంటి పానీయంగా కూడా టీ పేరు సంపాదించింది..అయితే మామూలుగా టీలో కాస్త చక్కెర కలుపుకొని తాగడం జరుగుతూ ఉంటుంది.. అయితే ఇప్పుడు తాజాగా టీ లోకి కొద్దిగా ఉప్పు కలుపుకొని తాగడం వల్ల కలిగేటువంటి ప్రయోజనాలు తెలిస్తే ఇక మీదట అలాగే తాగుతారని పలువురు నిపుణులు తెలియజేస్తున్నారు. వాటి గురించి చూద్దాం శరీరంలో ఉండే రోగ నిరోధక శక్తి పెంచడంలో ఉప్పు చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది.ఇది శరీరానికి అవసరమైన పోషకాలను అందించడమే కాకుండా గొంతు ఇన్ఫెక్షన్ నుండి కూడా బయటపడేలా చేస్తుంది.ఉప్పులో ఉండేటువంటి కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి ఖనిజాలు శరీరానికి చాలా ముఖ్యము. అందుకే కొన్ని సందర్భాలలో ఉప్పుని వేసుకొని కొన్నిటిలోకి తినాల్సి ఉంటుంది.వేసవి కాలంలో శరీరం హైడ్రేట్ కాకుండా ఉండడానికి ఉప్పు చాలా ఉపయోగపడుతుంది.టీలో కాస్త ఉప్పు వేసుకొని తాగడం వల్ల శరీరానికి జింకు వంటి పోషకాలు అందుతాయి. ఇది చర్మాన్ని సైతం నల్లగా ఉన్న తొలగించడానికి మొటిమల నుంచి బయటపడేయడానికి ఉపయోగపడుతుంది.ఎక్కువ తలనొప్పితో ఇబ్బంది పడేవారు టీలో కాస్త ఉప్పు కలుపుకొని తాగడం వల్ల వెంటనే ఉపశమనాన్ని పొందవచ్చు. అలాగే మనసు కూడా చాలా ప్రశాంతంగా రిలీఫ్ గా అవుతుంది.టీ లోకి కాస్త ఉప్పు వేసుకోవడం వల్ల రుచి మరింత పెరుగుతుందని చెప్పవచ్చు. అలాగే ఉప్పులో ఎలక్ట్రోలైట్ అనేది కచ్చితంగా ఉంటుంది ఇది మన శరీరానికి చాలా ఉపయోగపడుతుందట. ఉప్పు జీర్ణ రసాల ఉత్పత్తిని పెంచడానికి చాలా ఉపయోగపడుతుంది. ఇది మన శరీరా జీవక్రియ ప్రక్రియలో కూడా చాలా సహాయపడుతుంది. అయితే ఈసారి టీ తాగేటప్పుడు కాస్త ఉప్పు వేసుకొని తాగడం మంచిది.

# ఈ పండు వ్యాధులని తగ్గిస్తుంది?



మల్బరీ పండు ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు ఉంటాయి, ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది.మల్బరీలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి లభిస్తాయి. ఈ రెండూ చర్మానికి చాలా మేలు చేస్తాయి. యాంటీ-ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ డ్యామేజ్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్య సంకేతాలు త్వరగా చర్మంపై కనిపించవు. ఇందులో ఉండే విటమిన్ సి మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది..మల్బరీలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు అవసరం. ఫైబర్స్ కడుపులోని ఆహారం ప్రేగుల గుండా వెళ్ళడానికి సహాయపడతాయి. దీని కారణంగా మలబద్ధకం, ఉబ్బరం సమస్య ఉండదు.ఫైబర్, సమ్మేళనం మల్బరీలో కనిపిస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. వాస్తవానికి, అవి రక్తంలో చక్కెరను నెమ్మదిగా విడుదల చేయడంలో సహాయపడతాయి. అందువల్ల చక్కెర స్థాయి పెరగదు. దీన్ని చిరుతిండిగా తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పండ్లు మీ గుండెను జాగ్రత్తగా కాపాడేందుకు సహాయపడతాయి. అవి కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె, ధమనులను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని కారణంగా గుండెపోటు, అథెరోస్క్లెరోసిస్, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది.ఎముకల బలానికి ఇనుము, కాల్షియం చాలా ముఖ్యమైనవి. ఈ రెండు పోషకాలు మల్బరీలో ఉంటాయి. కాబట్టి వీటిని తినడం వల్ల ఎముకలు బలహీనపడకుండా ఉంటాయి.ఈ మల్బరీస్ చిన్నగా కనిపించినప్పటికీ, మీ బరువును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. వాటిలో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దాంతో పదే పదే ఆకలి బాధతప్పుతుంది. అతిగా తినకుండా ఉంటారు. అంతేకాదు..మల్బరీలో కేలరీల పరిమాణం కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.మల్బరీలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, వాటిలో పాలీఫెనాల్స్ ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. అందువల్ల, మల్బరీ తినడం వల్ల సీజనల్ ఇన్ఫెక్షన్లు మొదలైన వాటితో పోరాడటానికి, నివారించడంలో సహాయపడుతుంది.

స్థానిక వార్తలు

# ఇలాగైతే కోడిగుడ్లు ఎలా కొనేది?

ప్రోటీన్లు, పలు రకాల విటమిన్లు పొందేందుకు నేటికీ చాలామంది గుడ్డుకే ఓటు వేస్తారు. ధరలు భరించే స్థాయిలో ఉండడంతో.. చాలామంది గుడ్లను తమ దైనందిన జీవితంలో ఒక ఆహారంగా చేర్చుకున్నారు.. పైగా పౌల్ట్రీ ఫామ్ లు కూడా పెరగడంతో గుడ్లు కూడా విరివిగా లభించడం మొదలైంది. డాక్టర్లు కూడా సిఫారసు చేయడంతో చాలామంది గుడ్లను ప్రధాన ఆహారంగా తీసుకుంటున్నారు. కొందరు బ్రేక్ ఫాస్ట్ గా, ఇంకొందరు ఆహారంలో భాగంగా గుడ్లను లాగించేస్తున్నారు. మన వంటింట్లో ప్రధాన మెనూలో ఒక భాగమైన గుడ్డు ఇప్పుడు దూరమయ్యే పరిస్థితులు దాపురించాయి. ఎందుకంటే.. పెరిగిన ఉష్ణోగ్రత, కోళ్ల మరణాలు ఎక్కువగా ఉండటంతో గుడ్ల ఉత్పత్తి పడిపోయింది.. వినియోగానికి, సరఫరాకు అంతరం తారా స్థాయికి చేరింది. దీంతో గుడ్ల ధర పెరిగిపోయింది. గత ఏడాది మే నెలలో 100 యూనిట్ల కోడిగుడ్ల ధర 420 రూపాయలుగా ఉండేది. ఇప్పుడిది 445 రూపాయలకు చేరుకుంది. వచ్చే రోజుల్లో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.. డిమాండ్ కు అనుగుణంగా గుడ్ల ఉత్పత్తి జరగకపోవడంతో ధర అమాంతం



పెరుగుతోందని వ్యాపారులు అంటున్నారు. వాస్తవానికి ఈ సీజన్లో ఇలాంటి ధరలు తాము గతంలో ఎప్పుడూ చూడలేదని వారు నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు.. వాస్తవానికి ఏప్రిల్ నెల నుంచి కోడిగుడ్ల ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఇది ఊహించిందే అయినా.. మే నెల ప్రారంభంలో ఈ స్థాయిలో ధరలు పెరగడం మాత్రం ఇదే తొలిసారి. ఏప్రిల్ 5 నుంచి మే 4 మధ్య ఒక గుడ్డు ధర తక్కువలో తక్కువ 70 నుంచి 80 పైసల వరకు పెరిగింది. హైదరాబాదులో 100 గుడ్ల ధర 445 పలుకుతుంటే.. అదే కరీంనగర్, వరంగల్ కు వచ్చేసరికి 510 నుంచి 520 వరకు పలుకుతోంది. హెూల్ సేల్ ఇలా ఉంటే.. రిటైల్ మార్కెట్లో 550 నుంచి 580 వరకు 100 యూనిట్ల గుడ్ల ధరలు పెరిగాయి. హెూల్ సేల్ లో ఒక్కో గుడ్డు ధర మే 1న రూ. 4.25 ఉంటే.. మే ఐదుకు అది రూ. 5.25 కి చేరుకుంది..ఇక ఆన్ లైన్ ప్లాట్ ఫారం లలో అయితే ఆరు యూనిట్ల గుడ్ల ధర దాదాపు ?70 వరకు పలుకుతోంది..” గత కొద్ది రోజులుగా మార్కెట్లో గుడ్ల ధర అమాంతం పెరిగింది. 100 యూనిట్ల ధర 70 నుంచి 80 రూపాయల వరకు చేరుకుంది.. వేసవి వల్ల కోళ్లల్లో మరణాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఉత్పత్తి పడిపోయిందని పౌల్ట్రీ ఫార్మ్ నిర్వాహకులు చెబుతున్నారు. ఉత్పత్తి తగ్గిపోయింది కాబట్టి ధర పెంచక తప్పడం లేదని వారు అంటున్నారు. మేం కూడా ధర పెంచి విక్రయిస్తున్నాం.

## పేటీఎంకు మరో దెబ్బ..




ప్రముఖ మనీ ట్రాన్స్ ఫర్ బ్యాంక్ పేటీఎం బ్యాంక్ కు మరో దెబ్బ తగిలింది. పేటీఎంపై రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించినప్పటి నుంచి ఎన్నో అవాంతరాలు ఎదుర్కొంటున్న తరుణంలో తాజాగా ఈ కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ భవేష్ గుప్తా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే పేటీఎం కు సంబంధించిన కార్యకలాపాలు తగ్గిపోయాయి. మరోవైపు ఈ కంపెనీకి చెందిన షేర్లు పడిపోయాయి. ఈ తరుణంలో పేటీఎం వ్యవస్థాపకుడు విజయ్ శర్మ కంపెనీని గాడిలో పెట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఈ సంస్థకు చెందిన చీఫ్ ఆపరేటింగ్ రాజీనామాతో కలకలం ఏర్పడింది. అయితే ఆయన రాజీనామాకు కారణాలు ఏం చెప్పారో తెలుసా? రెండు నెలల కిందట పేటీఎంపై రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించినప్పటి నుంచి పేటీఎం కార్యకలాపాలు క్షీణించడం ప్రారంభమయ్యాయి. తాజాగా ఈ కంపెనీకి చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ భవేష్ గుప్తా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 31 మే 2024 వరకు ఆయన పదవిలో ఉంటారు. ఆ తరువాత సలహా దారు పాత్రలో కొనసాగుతారు. అయితే ఆయన రాజీనామాకు కారనాలేంటి? అని చర్చ జరుగుతున్న తరుణంలో.. పునర్వ్యవస్థీకరణలో భాగంగా వ్యక్తిగతంగా ఉన్న సమస్యలతోనే ఆయన తన పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. భవేష్ గుప్తా రాజీనామాను కంపెనీ ఆమోదించినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న పేటీఎంకు ఇది షాకింగ్ న్యూస్ అనుకున్నా.. త్వరలో మార్పులు ఉంటాయని కంపెనీ సీఈవో ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆయన పేటీఎం కష్టాల నుంచి బయటపడేందుకు ఇప్పటికే వివిధ కంపెనీలను సంప్రదించారు. కానీ ఎవరి నుంచి మద్దతు పొందలేకపోతున్నారు.

## భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆలోచిస్తున్నాను



ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ బెర్క్‌షైర్ యాన్యువల్ మీటింగ్‌లో తొలిసారి ఇండియన్ స్టాక్ మార్కెట్ గురించి వారెన్ బఫెట్ స్పందించారు. భారతదేశంలో షేర్లు గత 20 ఏళ్లలో మంచి పెర్ఫార్మెన్స్ చేస్తున్నాయన్నారు. ఐదో పెద్ద ఎకానమీగా ఉన్న ఇండియా తర్వలో మూడో ప్లేస్ కు చేరుకోబోతుందని తెలిపారు. ఇండియన్ ఈక్విట్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయాలని బెర్క్ షైర్ చూస్తోందా అనే ప్రశ్నకు.. బఫెట్ స్పందిస్తూ.. ఇండియా లాంటి దేశాల్లో బోలెడు అవకాశాలు ఉంటాయన్నారు. బెర్క్‌షైర్ మేనేజ్‌మెంట్ దీని గురించి ఆలోచిస్తుందని చెప్పుకొచ్చారు. ఈ సంస్థ ఎక్కువగా యూఎస్ కంపెనీల్లో పెట్టుబడులు పెడుతుంది.. కొన్ని సందర్భాల్లో మాత్రమే బయట దేశాల్లో ఇన్వెస్ట్ చేసిందన్నారు. కానీ, గతేడాది ఐదు జపనీస్ ట్రేడింగ్ హౌస్‌లలో డబ్బులు పెట్టింది.. అయితే, వీటి వాల్యుయేషన్ తక్కువగా ఉందని అని వారెన్ బఫెట్ పేర్కొన్నారు. ఇండియాలో ఇంకా గుర్తించని బోలెడు ఛాన్స్ లు ఉండొచ్చు. వీటి గురించి ఫ్యూచర్‌లో ఆలోచిస్తామన్నారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడంతో బెర్క్‌షైర్‌కు లాభమా? నష్టమా అనే దానిపై చర్చలు చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఇతరుల డబ్బులను మేనేజ్ చేస్తున్న వెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీలతో పోటీ ఉంటుంది.

# మన ఎగుమతులకు అంతర్జాతీయ అనిశ్చితులే బెంగ

అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతుండటం వల్ల, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశీయ ఎగుమతులపై ప్రభావం పడే అవకాశం ఉందని ఎగుమతిదార్ల సంఘం ఫియో అంచనా వేస్తోంది. అంతర్జాతీయంగా గిరాకీ పరిస్థితులు నెమ్మదించే అవకాశం ఉండటమూ ఇందుకు కారణంగా వివరించింది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం సృష్టించిన అనిశ్చితుల కారణంగా 2023–24లో మనదేశ ఎగుమతులు 3.11% తగ్గి 437 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు కూడా 8% తగ్గి 677.24 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ‘అంతర్జాతీయ పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. ప్రపంచవ్యాప్త గిరాకీపై ప్రభావం పడుతుంది. అందువల్ల ప్రస్తుత ఏప్రిల్–జూన్ త్రైమాసిక గణాంకాల్లో గిరాకీ నెమ్మదించినట్లు కనిపించే అవకాశం ఉంద’ని ఫియో డైరెక్టరు జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. అంతర్జాతీయ ఉద్రిక్తతలు మరింత పెరిగితే.. ప్రపంచ వాణిజ్యంపై తీవ్రంగానే ప్రభావం పడొచ్చని ఆయన హెచ్చరించారు. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు అధిక ద్రవ్యోల్బణం, అధిక వడ్డీ రేట్లు కూడా గిరాకీ నెమ్మదించడానికి ప్రధాన కారణాలు అవుతాయని వివరించారు. ఐరోపా లాంటి కొన్ని అభివృద్ధి



చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలు మరింత నెమ్మదించే అవకాశాలూ ఉన్నాయని ఆయన అన్నారు. 2023–24లో భారత కరెన్సీ అయిన రూపాయి మారకపు విలువ 1.3% తగ్గితే, చైనా యువాన్ 4.8%, థాయ్ భాట్ 6.3%, మలేసియా రింగిట్ 7% క్షీణించాయని తెలిపారు. ఇజ్రాయిల్–ఇరాన్ యుద్ధం ప్రభావంపై స్పందిస్తూ.. యూఈఏ, ఆ తర్వాత ఇరాన్‌కు వెళ్లే ఉత్పత్తుల గిరాకీ నెమ్మదించొచ్చని ఇంజినీరింగ్ రంగంలోని కొందరు ఎగుమతిదార్లు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు. ఆభరణాల గిరాకీ కూడా తగ్గే అవకాశం ఉందని అన్నారు. ఎగుమతిదార్లకు ఆర్థిక సహకారం కావాలి: ఎగుమతిదార్లకు నిధుల లభ్యత కోసం ప్రభుత్వం కొన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అజయ్ పేర్కొన్నారు.

# సూర్య మెరుపు శతకం..

# హైదరాబాద్‌ను చిత్తుగా ఓడించిన ముంబై




ప్లే ఆఫ్స్ రేసులో లేని ముంబై ఇండియన్స్ సొంత మైదానంలో గర్జించింది. తమపై రికార్డు స్కోర్ కొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను చిత్తుగా ఓడించి ప్రతీకారం తీర్చుకుంది. సోమవారం ఏకపక్షంగా సాగిన పోరులో టీ20 సంచలనం సూర్యకుమార్ యాదవ్(102 నాటౌట్) శతకంతో మెరవగా.. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ(37 నాటౌట్) మరోసారి సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. వీళ్లు నాలుగో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పడంతో హైదరాబాద్‌పై ముంబై 7 వికెట్ల తేడాతో గెలిచింది. దాంతో, ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్‌కి చేరాలనుకున్న కమిన్స్ బృందం కలలు కల్లలయ్యాయి. వాంఖడేలో ముంబై ఇండియన్స్ ఆల్‌రౌండ్ షోతో హైదరాబాద్‌ను హడలెత్తించింది. బౌలర్ల కృషితో 173 పరుగులకే కట్టడి చేసిన ముంబై.. ఆ తర్వాత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్(102 నాటౌట్) విధ్వంసంతో నాలుగో విజయం సాధించింది. ప్లే ఆఫ్స్ బెర్తు పోయిన వేళ గౌరవం కోసం ఆడుతున్న పాండ్యా సేనకు సూర్య, తిలక్ వర్మ(37 నాటౌట్) విక్టరీని గిఫ్ట్‌గా ఇచ్చారు. వీళ్లిద్దరూ నాలుగో వికెట్‌కు రన్స్ జోడించడంతో, ముంబై అలవోకగా గెలుపొందింది.


తొలుత ఆడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కొట్టింది చిన్న స్కోరే అయినా పేసర్లు ఆదిలోనే చెలరేగి నమ్మకం కలిగించారు. మార్కో జాన్‌సెన్ తన మొదటి ఓవర్లోనే ఇషాన్ కిషన్ (9)ను ఔట్ చేసి తొలి వికెట్ అందించగా.. కమిన్స్ తన వంతు అన్నట్టు రోహిత్ శర్మ(4)ను వెనక్కి పంపాడు. ఆ తర్వాత భువనేశ్వర్ సూపర్ బాల్‌తో తడబడుతున్న నమాన్ ధార్(0) ఇన్నింగ్స్‌కు తెరదించాడు. దాంతో, 31 పరుగులకే ముంబై మూడు వికెట్లు కోల్పోయింది. అంతే.. ఇక మ్యాచ్ మలుపుతిరిగినట్టే అనుకున్నారు.

**తిలక్ వర్మ(37 నాటౌట్), సూర్య(102 నాటౌట్)**

కానీ, సూర్యకుమార్ యాదవ్(102 నాటౌట్), తిలక్ వర్మ(37 నాటౌట్) లు ముంబైకి ఆపద్బాంధవులుగా మారారు. సెంచరీ భాగస్వామ్యంతో ముంబైని గెలుపు వాకిట నిలిపారు. ఈ జోడీని వీడదీసేందుకు కమిన్స్ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. నటరాజన్ బౌలింగ్‌లో సిక్సర్‌తో సూర్య సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో, ముంబై 7 వికెట్ల తేడాతో విజయభేరి మోగించింది.

**హెడ్, కమిన్స్ దంచగా..**

ముంబై గడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు తేలిపోయారు. బౌలింగ్‌కు అనుకూలించిన వాంఖడే పిచ్‌పై దంచలేక డగౌట్‌కు క్యూ కట్టారు. టాపార్డర్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ(11) విఫలంకాగా మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్(48) ఫర్వాలేదనిపించాడు. పవర్ ప్లే తర్వాత హార్దిక్ పాండ్యా(3/31) , పీయూష్ చావ్లా((3/33))లు చివర్లో కెప్టెన్ కమిన్స్(35 నాటౌట్), నితీశ్ కుమార్(20), మార్కో జాన్‌సెన్(17)లు దంచారు. తుషార వేసిన 20వ ఓవర్లో కమిన్స్ సిక్సర్, ఫోర్ బాదాడు. దాంతో, హైదరాబాద్ 8 వికెట్ల నష్టానికి 173 రన్స్ చేయలగలిగింది.



స్పోర్ట్స్

## స్కాట్లాండ్ వరల్డ్ కప్ స్క్వాడ్.. 15 మంది ఎవరంటే..?




అమెరికా, వెస్టిండీస్ గడ్డపై జరుగబోయే టీ20 వరల్డ్ కప్ టోర్నీకి కౌంట్‌డౌన్ మొదలైంది. దాంతో, పెద్ద జట్లు ఇప్పటికే తమ స్క్వాడ్‌ను ప్రకటించాయి. తాజాగా స్కాంట్లాండ్ క్రికెట్ బోర్డు సైతం టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌ను వెల్లడించింది. రిచీ బెర్రింగ్‌టన్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని సోమవారం హెడ్‌కోచ్ డగ్ వాట్సన్ అధికారికంగా ప్రకటించాడు. మాథ్యూ క్రాస్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. తుది బృందానికి ఎంపికైన ఆటగాళ్లతో కూడిన వీడియోను స్కాట్లాండ్ బోర్డు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది.

**స్కాట్లాండ్ స్క్వాడ్ :** రిచీ బెర్రింగ్‌టన్(కెప్టెన్), మాథ్యూ క్రాస్, బ్రాడ్లీ కర్రీ, క్రిస్ గ్రేవిస్, ఒలి హేర్స్, మైఖేల్ జోన్స్, మైఖేల్ లీస్క్, బ్రాండన్ మెక్‌మల్లెన్, జార్జ్ మున్సే, సఫ్యాన్ షరీఫ్, క్రిస్ సోలే, చార్లీ టీర్, మార్క్ వ్యాట్, బ్రాడ్ వేల్.

**ఆరో వరల్డ్ కప్**

జూన్ 1వ తేదీన పొట్టి ప్రపంచకప్ షురూ కానుంది. స్కాట్లాండ్ జట్టు తొలి పోరులో జూన్ 4న ఇంగ్లండ్‌తో తలపడనుంది. జూన్ 29న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో విజేత ఎవరో తేలిపోనుంది. పసికూనగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టి.. సంచలన విజయాలకు కేరాఫ్ అయిన స్కాట్లాండ్‌కు ఇది ఆరో వరల్డ్ కప్. ఈసారి మరింత మెరుగైన ప్రదర్శన చేయాలని బెర్రింగ్‌టన్ సైన్యం పట్టుదలతో ఉంది.



# చీరకట్టులో అందాల రాక్షసిలా..

కార్తీక దీపం సీరియల్ ద్వారా మోనిత పాత్రతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది శోభా శెట్టి. ఈ సీరియల్ లో విలన్ పాత్రలో తన నటనతో అదరగొట్టేసింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో శోభాకు విపరీతమైన ఫాలోయింగ్ వచ్చేసింది. ఇక ఆ తర్వాత బిగ్ బాస్ రియాల్టీ షోలో అడుగుపెట్టిన శోభా పూర్తిగా నెగిటివిటీని మూటగట్టుకుంది. అయితే ఈ షో నుంచి బయటకు వచ్చిన శోభా.. చూపుతో కట్టిపడేస్తోన్న శోభా శెట్టి.. చీరకట్టులో అందాల రాక్షసిలా.. నెట్టింట ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ ఫోటోస్, రీల్స్ షేర్ చేసే శోభా.. ఇప్పుడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుం టున్నాయి. పర్పుల్ చీరకట్టులో మరింత అందంగా కనిపిస్తుంది. తాజాగా ఈ వయ్యారి చేసిన ఫోటోషూట్ వైరలవుతుంది. ఇక ఇప్పుడు తన ప్రియుడు యశ్వంత్ తో నిశ్చితార్థం చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోను నెట్టింట షేర్ చేసింది. త్వరలోనే వీరిద్దరు ఇరు కుటుంబసభ్యుల సమక్షంలో పెళ్లి చేసుకోబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం యూట్యూబర్ గా మారి తన పర్సనల్ విషయాలను పంచుకుంటుంది. ఇక ఇటీవలే తన ప్రియుడు యశ్వంత్ తో కలిసి కొత్తింటి గృహప్రవేశం చేసింది శోభా. అలాగే త్వరలోనే వీరిద్దరు పెళ్లి బంధంతో ఒక్కటి కాబోతున్నారు. ఇక ఆ తర్వాత బిగ్ బాస్ రియాల్టీ షోలో అడుగుపెట్టిన శోభా పూర్తిగా నెగిటివిటీని మూటగట్టుకుంది. అయితే ఈ షో నుంచి బయటకు వచ్చిన శోభా.. కొన్నాళ్లు సైలెంట్ గా ఉండిపోయింది. ఆ తర్వాత తిరిగి నెట్టింట యాక్టివ్ అయ్యింది. కార్తీక దీపం సీరియల్ ద్వారా మోనిత పాత్రతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది శోభా శెట్టి. ఈ సీరియల్ లో విలన్ పాత్రలో తన నటనతో అదరగొట్టేసింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో శోభాకు విపరీతమైన ఫాలోయింగ్ వచ్చేసింది.



# రామ్ డబుల్ ఇస్మార్ట్ టీజర్ లాంఛ్ డేట్ ఇదే!

టాలీవుడ్ మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి డబుల్ ఇస్మార్ట్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో వస్తోన్న ఈ చిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. రామ్ అండ్ పూరీ టీం ముంబైలో మేజర్ షెడ్యూల్ పూర్తి చేశారు. లీడ్ యాక్టర్లపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. డబుల్ ఇస్మార్ట్ టీజర్ మే 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు సమాచారం. దీనికి సంబంధించిన పనులు కూడా కొనసాగుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. టీజర్ డేట్‌పై అధికారిక ప్రకటన కూడా త్వరలోనే రాబోతుందని టాక్. ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ సీక్వెల్‌కు మరోసారి పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ పూరీ టీం శక్తిమంతమైన త్రిశూలంతోపాటు బ్యాక్ డ్రాప్‌లో మంటలు కనిపిస్తున్న స్టిల్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది. ఈ మూవీ నుంచి రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని గన్స్ మధ్య స్టైలిష్‌గా ఉన్న డబుల్ ఇస్మార్ట్ లుక్‌కు ఇంప్రెస్ అవుతున్నారు ఫ్యాన్స్.ముంబైలో డబుల్ ఇస్మార్ట్ క్లైమాక్స్ ఫైట్ సీన్ కోసం ఏకంగా రూ.7 కోట్లు పెడుతున్నాడని ఇప్పటికే ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇదే నిజమైతే ఈ సారి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా అని ఫిక్సయిపోవచ్చు.



# మరోసారి బాలయ్య మూవీలో కాజల్?

నందమూరి నట సింహం బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో ప్రస్తుతం ఓ మూవీ రూపొందుతున్న విషయం మన అందరికీ తెలిసిందే. ఈ మూవీ కి మేకర్స్ ఇప్పటి వరకు టైటిల్ ను ఫిక్స్ చేయలేదు. దానితో ఈ సినిమాబాలయ్య కెరియర్ లో 109 వ మూవీగా రూపొందుతున్న నేపథ్యంలో ఈ సినిమా యొక్క షూటింగ్ ను "ఎన్ బికే 109" అనే వర్కింగ్ టైటిల్ తో మేకర్స్ పూర్తి చేస్తూ వస్తున్నారు. ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత సూర్య దేవర నాగ వంశీ నిర్మిస్తూ ఉండగా ... ఈ మూవీ కి ఎస్ ఎస్ తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఊర్వశి రౌటేలా, బాబీ డియోల్, చాందిని చౌదరి ఈ మూవీ లో ముఖ్య పాత్రలలో కనిపించబోతున్నారు. ఇకపోతే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ వైరల్ గా మారింది. అసలు విషయం లోకి వెళితే ... ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో ఈమె హీరోయిన్ పాత్రలో కాకుండా సెకండ్ ఆఫ్ లో వచ్చే నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రను కూడా బాబి సరికొత్తగా డిజైన్ చేసినట్లు తెలుస్తుంది. ఈ పాత్ర నిడివి తక్కువ గానే ఉన్నప్పటికీ అదిరిపోయే రేంజ్ లో ఈ క్యారెక్టర్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉంటే బాలకృష్ణ కొంత కాలం క్రితమే భగవంత్ కేసరి అనే సినిమాలో హీరో గా నటించాడు. ఇందులో కాజల్ అగర్వాల్హీరోయిన్ గా నటించింది. భగవంత్ కేసరి సినిమాలో బాలయ్య సరసన హీరోయిన్ గా నటించిన ఈమె బాలయ్య ప్రస్తుత మూవీ లో మాత్రం నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.



# తగ్గేదే లే.. బిజీయెస్ట్ హీరోయిన్‌గా ప్రియమణి!

ఎవరే అతగాడు సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది ప్రియమణి పెళ్లైన కొత్తలో సినిమాతో మంచి బ్రేక్ అందుకుంది. ఆ తర్వాత నాగార్జున, జగపతిబాబు, రవితేజ, జూనియర్ ఎన్టీఆర్, గోపీచంద్ లాంటి హీరోలతో సక్సెస్‌ఫుల్ చిత్రాల్లో నటించింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గేదేలే అనే ఫార్ములాను అప్లై చేస్తోంది. సౌత్‌లో టాప్ స్టార్లతో కలిసి నటించి టాప్ హీరోయిన్‌గా నిలిచింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యా సినిమాలు చేస్తూ దేశంలోనే వన్ ది టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతోంది. వచ్చే రెండేళ్లపాటు తన డేట్స్ అన్ని ఫుల్ అయ్యాయంటే ప్రియమణి ఎంత బిజీగా ఉందో అర్థమవుతుంది. ఇక ఓటీటీ సినిమాల విషయానికొస్తే ఈ భామ దర్శకనిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ సెలబ్రిటీగా మారిపోయింది. చివరగా ఓటీటీ ప్రాజెక్ట్ భామాకలాపం 2తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ప్రియమణి.. తాజాగా మోస్ట్ ఎవెయిటెడ్ అమెజాన్ ప్రైమ్ వీడియో షో ది ఫ్యామిలీ మ్యాన్ 3 షూటింగ్ కూడా మొదలుపెట్టింది. అజయ్ దేవ్‌గన్ నటించిన మైదాన్ సినిమాతో ప్రేక్షకులను పలుకరించింది. ప్రస్తుతం తమిళంలో కొటేషన్ గ్యాంగ్‌లో నటిస్తుండగా.. షూటింగ్ పూర్తి చేసుకుంది. మరోవైపు కన్నడలో %ఖష్ణుఋఋఝుతీఝు% చిత్రంలో నటిస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ప్రియమణి ది ఫ్యామిలీ మ్యాన్ 3తో ఎలా ఎంటర్‌టైన్ చేస్తుందో చూడాలంటున్నారు సినీ జనాలు. మొత్తానికి పెళ్లికి ముందు పెళ్లి తర్వాత నో రెస్ట్ అంటూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది

# 'కుబేర' కోసం ధనుష్ సాహసం.. 10 గంటల పాటు డంపింగ్ యార్డులో

తమిళ నటుడు ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'కుబేర'. ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్, ఫిదా, లవ్‌స్టోరీ వంటి బ్లాక్ బస్టర్‌లు అందుకున్న శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. అక్కినేని నాగార్జున ప్రత్యేకపాత్ర పోషిస్తున్నారు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి బ్యాంకాక్ షెడ్యూల్‌లో లీకైన ధనుష్, నాగార్జున లుక్‌లకు సినిమాపై అంచానాలు పెంచాయి. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ షూటింగ్‌లో ధనుష్ చేసిన పనికి ప్రశంసలు కురిపిస్తున్నారు నెటిజన్లు. ఈ చిత్ర షూటింగ్ ముంబయిలోని అతి పెద్ద డంప్‌యార్డ్‌లో జరుగుతుండగా.. మూవీలోని సన్నివేశాలు సహజంగా రావడం కోసం ధనుష్ 10 గంటల సేపు మాస్క్ కూడా లేకుండా డంప్‌యార్డ్‌లో నటించారని చిత్రయూనిట్ ప్రకటించింది. దీంతో సినిమాపై అతడికున్న డెడికేషన్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు కలిసి నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: నికేత్ బొమ్మి, నిర్మాతలు: సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు.



Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com